# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

గురువారం 10, అక్టోబర్ 2024 | 16 పేజీలు




## మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

11న ఖమ్మం,పాలేరు, మధిర నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో గురుకుల సముదాయ స్థలాలను పరిశీలించిన కలెక్టర్

16వ పేజీలో...

# పంచుకో.. దోచుకో

పచ్చనోటుకు... అధికారుల దాసోహం ..?

పర్మిషన్ నిల్ ... బిజినెస్ ఫుల్

గుండాల ఇసుక ర్యాంపు అవినీతి అధికారులకు కల్పతరువు

రాత్రి పదిదాటితే ఇసుక లారీల జాతర

ఒక్క భద్రాద్రిలోనే రూ.10లక్షలపైబడి చేతులు మారుతున్న ముడుపులు ..?

గుండాల ఇసుక రీచ్‌కు లంచాలే అనుమతులు ..?

భద్రాచలంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులున్నా అవినీతిపై స్పందన కరువు


మైనింగ్ శాఖ రాష్ట్ర ఇంచార్జ్ హెచ్చరించినా తీరు మార్చుకోని అధికారులు

అంతర్రాష్ట్ర పర్మిట్‌నే ఇసుక రవాణా పర్మిట్‌గా చూపిస్తూ యధ్దేశ్చగా అక్రమ రవాణా



భద్రాచలం సరిహద్దు ప్రాంతమైన గుండాల ఇసుక డంప్ యార్డ్ నుంచి యథేచ్ఛగా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా కొనసాగు తూనే ఉంది. గుండాల ఇసుక ర్యాంపు నిర్వహకులు అక్రమ పద్ధతిలో దోచుకున్న సొమ్మును పంచుతూ అధికారులను పచ్చనోటుకు దాసోహం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి లేకుండా ముడుపులే ఆధారంగా చేసుకుని లక్షల్లో అక్రమ వ్యాపారం నిర్వహిస్తూ పర్మిషన్ నిల్ ... బిజినెస్ ఫుల్ అన్న చందంగా కొనసాగుతుంది. బుధవారం ప్రభాతవార్తలో ప్రచురించబడిన "రైట్ .. రైట్" అనే శీర్షి కకు ఉలిక్కిపడిన ఇసుక మాఫియా ఎక్కడ వాహనాలను అక్కడే నిలుపుదల చేసి ముడుపులు తీసుకున్న అధికారులతో ఏ విధంగా ఈ అక్రమ ఇసుక వ్యాపారం నిర్వహించాలని చర్చించినట్లు సమాచారం. అయితే రాత్రి 9:30గంటల నుంచి తెల్లవారు జాము 5గంటల వరకు యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చేసుకోమని అటు ఆంధ్రా, ఇటు తెలంగాణ అధికారులు ఇసుక మాఫియాకు అభయమిచ్చినట్లు సమాచారం. బుధవారం రాత్రి 10:45గంటలకు గుండాల ఇసుక రీచ్ వద్ద సుమారు వంద నుంచి 120 లారీలు ఇసుకను అక్రమంగా తరలించారు. ఇంత బహిరంగంగా వందల కొద్ది లారీలతో కోట్లాది రూపాయల ఇసుకను తరలిస్తున్నారంటే ఇసుక మాఫియాకు అధికారుల అండదండలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఆంధ్ర ప్రాంతమైన గుండాల ఇసుక డంప్ యార్డ్ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అంతర్‌రాష్ట్ర వాహన పర్మిట్‌ను ఆధారంగా చేసు కుని ప్రతి రోజు సుమారు 100 లారీల వరకు ఇసుకను అక్రమంగా తరలిస్తూ తమ దారికి ఎవ్వరూ అడ్డం రాకుండా పచ్చనోటు తో లోబర్చుకుంటూ మూడు పువ్వులు, ఆరు కాయలుగా వ్యాపారం నిర్వహిస్తున్న ఇసుక మాఫియాకు అడ్డుకట్ట పడింది.

భద్రాచలం, ప్రభాతవార్త



2 లో..




రాత్రి సమయంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీలు





16 లో..

## అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు

రఘునాథపాలెంమండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, అక్టోబర్ 9, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మంత్రి రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.



16వ పేజీలో...

## ఆయుర్వేదానికి అనుకూలమైన మొక్కలు పెంచాలి

- జిల్లాలో 1.50 లక్షల ఎకరాల్లో మునగసాగు చేసేలా చర్యలు తీసుకోవాలి
- రైతులకు అంతర్‌పంటలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జితేష్ విపాటిల్

## ఆర్టీసీ బస్సు.. ఆటో ఢీ

ఇద్దరు భవాని మాలధారుల మృతి



6వ పేజీలో...




# పంచుకో.. దోచుకో ..

## (మొదటి పేజీ తరువాయి..)

**-గుండాల ఇసుక ర్యాంపు అవినీతి అధికారులకు కల్పతరువు**

భద్రాచలం సరిహద్దులో ఉన్న ఆంధ్ర ప్రాంతంలోని గుండాల వద్ద ఎంతో నాణ్యమైన ఇసుక లభ్యం కావడంతో అనేకమంది నిర్మాణ సంస్థకు చెందిన ఇక్కడి ఇసుకకు అధిక ధర చెల్లించి కొనుగోలు చేయడంతో అక్రమ ఇసుక వ్యాపారస్తుల దృష్టి ఈ రీచ్‌పై పడింది. ఇక్కడి నుండి ఇసుకను తరలించుటకు తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం మీదుగా ప్రయాణించాల్సి ఉంది. అందుకు గాను భద్రాచలంలోని వివిద శాఖల అధికారులను ముందస్తుగానే ఇసుక మాఫియా కలిసి మచ్చిక చేసుకుని అక్రమ ఇసుక వ్యాపారం యద్ధేశ్చగా నిర్వహించుకోవడానికి మీ వంతు సహకారం కావాలని, అందుకు గాను అక్రమ వ్యాపారంలో వచ్చే లాభాల నుండి మీకు కొంత భాగం చెల్లిస్తానని ఒప్పందం చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే మైనింగ్, టీజీఎండీసీ శాఖల అధికారులకు, భద్రాచలంలోని ముఖ్యమైన శాఖల అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు అందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. భద్రాచలం పట్టణంలో వివిధ అధికారులకు ఇప్పటికే సుమారు రూ.10లక్షల పైబడి ముడుపులు ముట్టినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముడుపులు తీసుకునే అధికారులు బుధవారం వార్త పత్రికలో వచ్చిన కథనానికి ఆందోళనకు గురై తమ బండారం ఎక్కడ బయట పడుతుందో అని, గుమ్మడి కాయల దొంగ భుజాలు తడుముకున్నట్లుగా వ్యవహరించినట్లు సమాచారం. ఏది ఏమైనా గుండాల రీచ్ సమీప ప్రభుత్వ శాఖలోని అవినీతి అధికారులకు కల్పతరువు మారింది అనడంలో ఎటువంటి సందేహం లేదు.

**-భద్రాచలంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులున్నా అవినీతిపై స్పందన కరువు**

భద్రాచలం పట్టణంలో ఒక ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు విధులు నిర్వహిస్తున్నా ... ఇక్కడ జరిగే అవినీతి బాగోతాలపై క్షేత్రస్థాయిలో దృష్టి కేంద్రీకరించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వారి వారి శాఖల్లోని అవినీతి ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నా ... వాటిపై దృష్టి కేంద్రీకరించి నిర్మూలించే దిశగా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన ఏఎస్పీ పారితోష్ పంకజ్, ప్రస్తుతం జిల్లా ఎస్పీగా ఉన్న రోహిత్‌రాజ్‌లు అవినీతి ఆరోపణలపై తక్షణమే స్పందించి క్రమశిక్షణ చర్యలు తీసుకున్న సంఘటనలు అనేకం. ఈ అధికారులు పనిచేసిన సమయంలో కింది స్థాయి అధికారులకు, సిబ్బందికి తప్పు చేస్తే చర్యలు తప్పవని భయం ఉండేది. ప్రస్తుతం భద్రాచలం ఏఎస్పీగా పనిచేస్తున్న అంకిత్‌కుమార్ సంక్వార్ కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

**-మైనింగ్ శాఖ రాష్ట్ర ఇంచార్జ్ హెచ్చరించిన తీరు మార్చుకోని అధికారులు**

అంతరాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రాలను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ ఇంచార్జ్ సురేంద్రమోహన్ భద్రాద్రి జిల్లా మైనింగ్ శాఖ అధికారులకు తీవ్ర హెచ్చరికలను జారీ చేశారు. భద్రాచలంకు సరిహద్దుల్లో ఉన్న ఆంధ్ర, ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుండి ఎటువంటి అక్రమ రవాణాలు, తెలంగాణలోకి ప్రవేశించరాదని ఇట్టి వాటిల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అయినా ముడుపులే ప్రధానంగా భావించే మైనింగ్, టీజీఎండీసీ, తాత్కాలిక సిబ్బంది దగ్గర ఉండి మరి అక్రమ ఇసుక రవాణాలను సరిహద్దులు దాటిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ తతంగం అంతా జిల్లా స్థాయి అధికారుల కన్నుసన్నల్లోనే నడుస్తుందని జగమేరిగిన సత్యం.

**-అంతరాష్ట్ర పర్మిట్‌నే ఇసుక రవాణా పర్మిట్‌గా చూపిస్తూ యద్దేశ్చగా అక్రమ రవాణా**

ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి లారీలు (టిప్పర్‌లు) ప్రయాణించాలంటే ఆ రాష్ట్ర తాత్కాలిక పర్మిట్ ఉండి ఉండాలి. అందుకు గాను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన లారీలు తెలంగాణకు వివిధ రకాల ట్యాక్స్‌ల రూపంలో రూ.6250లు చెల్లించాల్సి ఉంటుంది. ఇదే అదునుగా తీసుకుని గుండాల డంప్ యార్డ్ నుండి తెలంగాణ రాష్ట్రానికి తాత్కాలిక పర్మిట్‌ను తీసుకుని ఆ పత్రంను చూపించి అన్ని అనుమతులు ఉన్నాయని నమ్మపలుకుతూ యద్దేశ్చగా రోజుకు వంద లారీలపైనే అక్రమ వసూళ్ళకు నిలయమైన భద్రాచలం బ్రిడ్జి వద్ద ఉన్న ఫారెస్టు చెక్‌పోస్టు మీదుగా ప్రయాణిస్తున్నాయి. ఈ అక్రమ రవాణా అని తెలిసినా కూడా ముడుపులు తీసుకున్న అధికారులు పరోక్షంగాను, ప్రత్యక్షంగాను అండదండగా నిలబడి వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



# కామేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ ఉత్సవాలు

**బతుకమ్మ ప్రదర్శనలో పాల్గొన్న ఎంపీడీవో,ఎంపీవో**

**ఆటపాటలతో ఆనందాన్ని పంచుకున్న అధికారులు, ఉద్యోగులు**

**బదిలీ అయిన పంచాయితీ కార్యదర్శులకు ఘన సన్మానం**

**కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ ఉత్సవాలను ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బతుకమ్మలతో ప్రదర్శన నిర్వహించి సందడి చేశారు.బతుకమ్మ పాటలకు ఆడి పాడి అధికారులు, ఉద్యోగులు, పంచాయితీ కార్యదర్శులు ఆనందాన్ని పంచుకున్నారు.ఇటీవల బదిలీ అయిన మండల పరిధిలోని పంచాయితీ కార్యదర్శులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి వారి సేవలను ప్రశంసించారు.పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు జి.నెహ్రూ, కార్యదర్శి బి.రవికుమార్, కార్యదర్శులు పి.అనిల్‌కుమార్, డి.రమేష్ తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ టి.నరేందర్, సీనియర్ అసిస్టెంట్ మైలవరపు సాంబశివరావు, ఏపీవో అద్దంకి శ్రీరాణి,పంచాయితీ కార్యదర్శులు హెచ్.పార్వతి,అనురాధ,భార్గవి,రమేష్,చరణ్,సురేష్,నూతన పంచాయితీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శంకర్, మండల పరిషత్ సిబ్బంది, పంచాయితీ ఈ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం మహాదానం: సిఐ రాములు

**కోదాడ ప్రభాతవార్త:**

అన్నదానం మహాదానమని పట్టణ సీఐ రాము అన్నారు. బుధవారం పట్టణంలోని కోదండ రామ స్వామి ఆలయంలో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం విశేష దినం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుబండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యర్రా వెంకట నారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించి మాట్లా డారు. ట్రస్ట్ సామాజిక సేవలు అభినందనీయమన్నారు. మరో ముఖ్యఅతిధి మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ, నేమ్మాది దేవమణి మహిళా కౌంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు యర్రా భారతమ్మ, యర్రా శ్రీనివాసరావు, జ్యోతి, యర్రా చంద్రశేఖర్, అనూష, వశిష్ట, గాయత్రి, విదిజ్ఞ చారుహాసిని, దేవాలయ ధర్మకర్తలు నాగుబండి లక్ష్మయ్య, రంగా, పైడిమర్రి వెంకటనారాయణ, పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, యాద సుధాకర్, పత్తి నరేందర్, కిషోర్, సత్యనారాయణ, గరిణే శ్రీధర్, రవికుమార్, బండారు శ్రీనివాసపాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష నిర్వహించిన మున్సిపల్ కమిషనర్



**కార్పొరేషన్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**

నగరంలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అసిస్టెంట్ కమీషనర్‌తో కలిసి శానిటరీ సూపర్‌వైజర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో బుధవారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. డివిజన్‌లో ఖాళీ స్థలాల్లో నీరు ఆగి ఎటు వెళ్లకుండా ఉన్నటు వంటి ఖాళీ స్థలాలను ప్రతి గురువారం ప్రతి డివిజన్‌లో రెండు స్థలాలను ఎంపిక చేసుకొని ఆ స్థలాన్ని శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆ స్థల యజమానులకి నోటీసులు ఇచ్చి అవి శుభ్రం చేసుకోమని చెప్పాలన్నారు. వారు శుభ్రం చేసుకొని ఎడల వారిపైన జరిమానా విధించాలన్నారు. అంతే ఖాళీగా ఉండి నీరు ఆగుతున్న ప్రదేశాలు అన్నింటిని మట్టితో నింపుకునేలా యాజమానులకు నోటిసులు ఇవ్వాలని వారు మట్టి నింపుకోకుండా మరల నీరు ఆగిన యెడల అట్టి స్థలాన్ని కార్పొరేషన్ వారే శుభ్రపరచి ఆ శుభ్రపరచడానికి అయినటువంటి ఖర్చుల్ని ఆ ప్లాట్ యజమానుల దగ్గర నుంచి వసూలు చేసి శుభ్రపర్చినందుకుగాను మళ్లీ ఫైన్ కూడా విధించాలని సంబంధిత ఎస్పైలకి శాలరీ సూపర్‌వైజర్‌ని కమీషనర్ ఆదేశించడం జరిగింది. కార్పొరేషన్ వారు నోటీసులు ఇచ్చాక శుభ్రపర్చుకోనందుకు వారికి ఐదువేలకు అంతకుమించి భారీగా జరిమానా విధించాలన్నారు. జరిమానా విధించిన కూడా వారు శుభ్రపర్చుకోకుండా జరిమానా చెల్లించకుండా ఉన్న యెడల వారి స్థలాన్ని తెలంగాణ మున్సిపల్ యాక్ట్ 2019 ప్రకారం వారిపై చర్యలు తీసుకోబడతాయన్నారు.

# సబ్ కోర్టు ఏపీసీగా సిలివేరు

**కోదాడ ప్రభాతవార్త:**

కోదాడ సబ్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది శిలివేరు వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. కోదాడ బార్ అసోసియేషన్‌లో గత మూడు దశాబ్దాలుగా సిలివేరు వెంకటేశ్వర్లు న్యాయవాద వృత్తిని కొనసాగిస్తున్నారు. ఆయన గతంలో కోదాడ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా, ఎస్బీఐ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యునిగా పనిచేశారు. వెంకటేశ్వర్లు విద్యాభ్యాసం 10వ తరగతి వరకు చిట్యాల ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ రామన్నపేట ప్రభుత్వ కళాశాలలో, డిగ్రీ హైదరాబాద్‌లోని అంబేద్కర్ కళాశాలలో, లా డిగ్రీ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. ఏపీపీగా ఎంపికైన సందర్భంగా సిలివేరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ధన్యవాదాములు తెలిపారు. కాగా కోర్టులో ఏపీపీగా విధుల్లో చేరుతున్న వెంకటేశ్వర్లును స్నేహితులు, న్యాయవాదులు, పురప్రముఖులు అభినందించారు.

# పిఆర్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పందిరి

**మునగాల ప్రభాతవార్త:**

పిఆర్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పందిరి బ్రహ్మారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని తిమ్మా రెడ్డి గూడెం పాఠశాల ఉపాధ్యయులుగా పనిచేస్తున్న తనను హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా, మండల నాయకులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. పిఆర్‌టియు సంఘ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పందిరి బ్రహ్మారెడ్డిని రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా ఆయుధ పూజ

## - పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రం సమీపంలోని హేమచంద్రాపురంలో ఉన్న జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో దసరా నవరాత్రుల సందర్భంగా ఆయుధ పూజను ఘనంగా ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. అడిషనల్ ఎస్పీ టి.



సాయిమనోహర్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డీఎస్పీ



సత్యనారాయణ, ఇతర పోలీసు అధికారులు పాల్గొని పూజలు చేశారు. ఆయుధ పూజ అనంతరం వాహన పూజలు కూడా చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో భాగంగా ఈ రోజు ఆయుధ పూజా కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సహపంక్తి బోజనాలు చేశారు.





# ప్రతిభ చాటిన ఇన్స్‌పెక్టర్లకు ప్రశంసలు

*క్రైం ఖమ్మం అక్టోబర్ 09 ప్రభాతవార్త :*



రాష్ట్రస్థాయి వశిష్ట టెన్నిస్ అకాడమీలో టెన్నిస్ అకాడమీలో జరిగిన టోర్నమెంట్లో విజేతలైన సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు కోపెల సతీష్, రామారావులను జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ప్రశంసించారు. బుధవారం కమీషనరేట్‌లోని మర్యాదపూర్వకంగా కలిసిన వారిద్దరిని అభినందించారు. హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్లో 30 ఏళ్ల జంట విభాగంలో రన్నర్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. వారికి కమీషనర్ షీల్డ్ బహుకరించారు.

# ఆరు అనాధ మృతదేహాలకు అంత్యక్రియలు

## - మానవత్వం చాటుకున్న అన్నం ఫౌండేషన్

## - బల్లేపల్లి వైకుంఠధామంలో ఖననం



*క్రైం ఖమ్మం అక్టోబర్ 09 ప్రభాతవార్త :*

నగరంలో వివిధ కారణాలవల్ల మృతి చెందిన ఆరు అనాధ మృతదేహాలకు బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. అన్నం ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మురళి వివరాలను సేకరించి బల్లేపల్లి వైకుంఠదామంలో ఖననం చేశారు. టూ టౌన్ పరిధిలోని పాత బస్టాండ్ దగ్గర, ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల బస్టాప్ దగ్గర ఇటీవల యాచక వృద్దులు మృతి చెందారు. పోలీసులు వారి మృతదేహాలను ప్రభుత్వ వైద్యశాల శవాల గదిలో భద్రపరిచారు. వీరితోపాటు మున్నేరులో గుర్తుతెలియని యువకుడు మృతి చెందగా ఆ మృతదేహాన్ని కూడా పోలీసులు భద్రపరిచారు. ఒక వృద్ధమహిళ దేహంతో పాటు అన్నం ఫౌండేషన్లో గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందినది, మొత్తం ఆరు మృతదేహాలు డెత్ క్లియర్ చేయించి ఎవరు రానందువల్ల పోలీసులు ఓపి రాసి వైద్యశాల సిబ్బందికి సమాచారం అందించారు. పోలీసుల సమక్షంలో ప్రభుత్వ వైద్యశాల నుండి మృతదేహాలను తీసుకొని సాంప్రదాయ పద్ధతిలో దహన సంస్కారాలు నిర్వహించారు. అన్నం ఫౌండేషన్ ఛైర్మన్ తో పాటు, అన్నం అమరేశ్వరరావు, ఫౌండేషన్ నిర్వాహకులు చేయూత అందించారు.

# కమీషనర్ ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరణ

## - టూ టౌన్ నుండి స్థానభ్రంశం

*క్రైం ఖమ్మం అక్టోబర్ 09 ప్రభాతవార్త :*



ఖమ్మం నగర టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రఫీకి స్థానభ్రంశం కలిగింది, జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు ఏన్కూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా రఫీని అక్కడ నియమించారు. ఈ సందర్భంగా బుధవారం భారతీయ గోరు బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజ్ చౌహాన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బంజారా పోరుబాట నాయకులు భూక్య శివ నాయక్, చందునాయక్, రమేష్‌నాయక్, బాబులాల్ నాయక్ పాల్గొని తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

# తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ

## - కోలాహలంగా మారిన పోలీస్ పేరేడ్ గ్రౌండ్



*క్రైం ఖమ్మం అక్టోబర్ 09 ప్రభాతవార్త :*

ఖమ్మం నగర పోలీస్ పేరేడ్ గ్రౌండ్లో బతుకమ్మ వేడుకలు బుధవారం రాత్రి కోలాహలంగా జరుపుకున్నారు, పోలీస్ కుటుంబాలు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మను పేర్చి ఆడి పాడారు, జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ సతీమణి నిషితశర్మ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పరేడ్ మైదానంలో పచ్చటి వాతావరణంలో గౌరమ్మకు పూజలు నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకైన బతుకమ్మ వేడుకలను పోలీస్ కుటుంబాలు ఆనందోత్సవాల మధ్య పాటలు పాడుతూ, కోలాటాలు వేస్తూ ఆనందంగా జరుపుకున్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి రంగురంగుల బతుకమ్మలుగా సుందరంగా అలంకరించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ విశిష్టతను చాటుకున్నారు, ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్లు నరేష్‌కుమార్, ప్రసాదరావు, ఏసీపీలు సాంబరాజు, రవి, నరసయ్య, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, ఏవో బేగం, రాజిరెడ్డి, సతీష్, ఉదయ్‌కుమార్, రమేష్, రాజు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కిష్టారం ఓసీ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో మట్టా దయానంద్, రజాక్‌లు



*రుద్రంపూర్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలోని కిష్టారం ఓసీలో దేవీ నవరాత్రుల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయాకర్, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన మహా అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా అన్ని గనుల్లో డిపార్ట్‌మెంట్‌లలో అమ్మవారి ఆలయాలను అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారని, ప్రతీ ఒక్కరూ భక్తిశ్రద్ధలతో నవరాత్రులలో తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి దసరా సంబురాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కారర్యక్రమంలో చెన్నకేశవరావు, బట్టి విక్రమార్క, తీగల క్రాంతికుమార్, బాలాజీ, రామారావు, కాసర్ల సమ్మయ్య, నాగేశ్వరరావు, దొంతిమల్ల శ్రీనివాస్, అశోక్, పోషం శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనాలు నడిపితే జైలుకే

### - పండుగల వేళ రద్దీగా ఉన్న ప్రదేశాల్లో జర భద్రం

### - లారీ డ్రైవర్లకు ట్రాఫిక్ ఎస్సై నరేష్ సూచన



*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:*

మద్యం సేవించి భారీ వాహనాలతో ప్రయాణం చేసే వారిపై పోలీసు శాఖ పూర్తి స్థాయిలో నిఘా ఉంటుందని, అలాంటి ప్రయాణం చేసే వారిపై పోలీసు శాఖ పూర్తి స్థాయిలో నిఘా ఉంటుందని అలాంటి వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై నరేష్ లారీ డ్రైవర్లకు సూచించారు. బుధవారం చుంచుపల్లి మండలంలోని బైపాస్‌రోడ్డు వద్ద లారీ డ్రైవర్లతో మాట్లాడుతూ... పట్టణంలో పండుగలు సందర్భంగా ప్రాంతాలన్నీ రద్దీగా మారాయని, భారీ వాహనాలతో మద్యం సేవించి డ్రైవర్లు ఎవరన్నా నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రజలకు ఆటంకం కలిగిస్తే తప్పకుండా పోలీస్‌శాఖ చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని రద్దీ ఉన్న ప్రాంతాల్లో అతి జాగ్రత్తగా సురక్షితంగా వాహనాలు డపాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ఎస్సై ఆదేశాల మేరకు పట్టణాల్లో భారీ వాహనాలను కేటాయించిన సమయంలో మాత్రమే అనుమతించబడుతుందని, ఎవరైతే అనుమతి లేకుండా భారీ వాహనంతో రద్దీగా ప్రాంతాలకు వస్తారో వారిపై ఖచ్చితంగా నిఘా ఉంటుందని అన్నారు.,

## ప్రగతివీవో బతుకమ్మ సంబురాలు

*రుద్రంపూర్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:*



గౌతంపూర్‌లో ప్రగతి వీవో గ్రామ సమైక్య ఆధ్వర్యంలో వీవో పద్మ నేతృత్వంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. టూటౌన్ సీఐ రమేష్‌కుమార్, ఐఎన్‌టీయూసీ నేత ఎండీ రజాక్‌లు పాల్గొని డ్వాక్రా మహిళల బతుకమ్మలను తిలకించారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన బతుకమ్మలలో మొదటి బహుమతిగా రూ.3 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.2 వేలు చొప్పున అందించారు. అదే విధంగా ఐదుగురికి కన్సోలేషన్ కింద రూ.500 చొప్పున నగదును ఇచ్చారు., ఈ కార్యక్రమంలో సీసీ భాగ్యమ్మ, గ్రామ దీపికలు, మహిళలు పాల్గొన్నారు.




# ఆరుగ్యారెంటీల అమలుకై పోరాటాలు నిర్వహించాలి

## -సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీల అమలుకు ప్రజాపోరాటాలు నిర్వహించాలని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండల కేంద్రమైన లక్ష్మీనగరం గ్రామ 12వ శాఖ మహాసభ, అచ్యుతాపురం నాలుగవ శాఖ మహాసభ గుడ్ల తాతారావు, తెల్లం దర్మయ్య అధ్యక్షతన ములకపాడు గ్రామంలో ఉన్న సీపీయం పార్టీ కార్యాలయం వద్ద బుధవారం జరిగింది. ఈ శాఖ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. తొలుత సీపీయం పార్టీ జెండాను లక్ష్మీనగరం మాజీ సర్పంచ్ సరియం రాజమ్మ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన శాఖ మహాసభలో మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ … తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు జరగడం లేదని, రెండు గ్యారెంటీలు మాత్రమే అమలు అవుతున్నాయని, ఫ్రీ బస్సు, ఉచిత కరెంటు మినహా నాలుగు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆయన దుయ్యబట్టారు. లక్ష్మీనగరం, అచ్యుతాపురం పంచాయతీల పరిధిలోని అంతర్గత రహదారులకు డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని, అన్ని వర్గాల అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్‌కార్డులు మంజూరు చేయాలని, నిరుద్యోగ సమస్యను తీర్చాలని, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలో సీపీయం పార్టీకు పూర్వ వైభవం తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కారం పుల్లయ్య, యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, సరియం కోటేశ్వరరావులతో పాటు లక్ష్మీనగరం నూతన శాఖ కార్యదర్శిగా గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, అచ్యుతాపురం శాఖ నూతన కార్యదర్శిగా బచ్చువల్లి వెంకటేశ్వర్లులను ఎన్నుకున్నారు.

## సాకేతపురం వర్తకసంఘం ఆధ్వర్యంలో ఘనంగా దేవీనవరాత్రులు

*సారపాక, ప్రభాతవార్త :*



సాకేతపురి వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీదేవీ 19వ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించి సామూహిక సరస్వతి పూజలను విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. సుమారుగా 50 మంది పిల్లలు పాల్గొన్నారు. సాయంకాలం 7 గంటల నుంచి 8 గంటల వరకు అమ్మవారికి, భారతమాతకు సామూహిక హారతులు మహిళ భక్తులచే ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర సేవికాసమితి, ఖమ్మం విభాగ్ కార్యవాహిక కొంపెల్ల సురేఖ పాల్గొన్నారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## నకిరిపేట సీపీయం గ్రామశాఖ కార్యదర్శిగా నర్సింగ్ లింగస్వామి

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం సారపాకలోని నకిరిపేట సీపీయం గ్రామశాఖ నిర్వహించగా నర్సింగ్ లింగస్వామి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా జెండా ఆవిష్కరణ దాసరి బాబు ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బీ.నర్సా రెడ్డి పాల్గొని మనదేశంలో మత విదేశాలు రెచ్చగొడుతున్న ప్రభుత్వాలు వీటి పట్ల ప్రజలు యువతరం యువకులంతా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ దేశంలో లౌకిక దేశమని మన దేశ పౌరుల్ని మతాల వారీగా కులాల వారీగా విడదీసి పాలించటానికి ప్రయత్నం చేస్తున్న పాలకులకు యువతరం ముందుకు రావాలని వారికి సరైన బుద్ధి ఆ ప్రభుత్వాలకు చెప్పాల్సిన అవసరం యువకులపై ఉందని అన్నారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు గుంటక కృష్ణ, పాండవుల రామనాదం, శ్యామల అజయ్‌కుమార్, బుర్ర వెంకన్న, నాయిని సంజీవయ్య, మంగమ్మ, బుచ్చమ్మ, దాసరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఐశ్వర్యలక్ష్మిగా దర్శనమిచ్చి శ్రీమహాలక్ష్మి అమ్మవారు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సమీపంలోని బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన శ్రీమహాలక్ష్మి అమ్మవారి మండపం వద్ద శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నారు. ఈ సందర్భంగా అమ్మవారు బుధవారం ఐశ్వర్యలక్ష్మి(సరస్వతీదేవీ) అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విద్యార్థిని, విద్యార్థులు అమ్మవారిని విద్యాబుద్ధులు ప్రసాదించాలని కోరుకున్నారు. అదేవిధంగా మహిళా భక్తులు అమ్మవారి ముందు సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండప కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కలప పట్టివేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలోని దుమ్ముగూడెం మండలం గౌరవరం గ్రామశివారులో అక్రమంగా తరలిస్తున్న టేకు కలపను ఎఫ్ఆర్‌వో కమల ఆధ్వర్యంలో బుధవారం దాడి చేసి స్వాధీన పరుచుకున్నారు. సుమారు రూ.40వేలు విలువ చేసే కలపను స్వాధీన పరుచుకున్నట్లు దుమ్ముగూడెం రేంజ్ అధికారి తెలిపారు.

## విజయలక్ష్మి అలంకారంలో అభయమిచ్చిన శ్రీలక్ష్మీతాయారమ్మ వారు

### -నేడు ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మవారు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీదేవీశరన్నవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి వేడుకలు కన్నులవిందుగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ అష్టలక్ష్మి అలంకారాలలో దర్శనమిస్తుండగా … బుధవారం విజయలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చి భక్తులను కరుణించారు. అర్చకస్వాములు ముందుగా ఉదయం అమ్మవారి సన్నిధిలో అభిషేకం, అమ్మవారిని విజయలక్ష్మి అలంకారం గావించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మధ్యాహ్నం కుంకుమార్చన, విశేషదర్బారు సేవ, నివేదన, మంత్రపుష్పం, భక్తులకు ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం శ్రీరామాయణంలో పలు కాండలను పారాయణం చేశారు. అర్చకస్వాములు ఈ సందర్భంగా విజయలక్ష్మి అలంకార విశిష్టతను వివరించారు. అనంతరం అనేకమంది మహిళలు అమ్మవారి ముందు సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో అదేవిధంగా నేడు శ్రీలక్ష్మీతాయారమ్మవారు ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## సరస్వతి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లక్ష్మీనగరం గ్రామంలోని శ్రీదాసాంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో ఉన్న అమ్మవారు మూలనక్షత్రం సందర్భంగా సరస్వతి దేవి అలంకరణలో బుధవారం భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని విద్యార్థులందరికి సకల విద్యలు కలుగ చేయాలని అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ అర్చకుడు ఆరుట్ల రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రయుక్తంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామపెద్దలు, భక్తులు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రభుత్వ నిషేధిత గంజాయిని బుధవారం ఎస్సై విజయలక్ష్మి పట్టుకున్నారు. వివరాలలోకి వెళితే … రాంబాబు, లోవా అనే ఇద్దరు వ్యక్తులు గంజాయిని లగేజీ బ్యాగ్‌లలో భద్రపరిచి ఒడిశా నుంచి విజయవాడ వెళ్తున్న తరుణంలో బస్సు మారడానికి భద్రాచలంలో దిగగా అప్పుడే పెట్రోలింగ్‌కు వచ్చిన ఎస్సై విజయలక్ష్మికు ఆ ఇరువురి వ్యక్తులపై అనుమానం వచ్చి తనిఖీ చేయగా గంజాయి బయట పడింది. వెంటనే ఇరువురిని, గంజాయిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. పట్టుబడిన గంజాయి 14 కేజీల లభ్యమైందని, దీని విలువ సుమారు రూ.3లక్షలు ఉంటుందని అంచనా వేశారు. తనిఖీలలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీసరస్వతిదేవీగా అమ్మవారి దర్శనం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని పాత మార్కెట్‌లో పాతమార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గమ్మ మండపం వద్ద శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ వారు బుధవారం భక్తులకు శ్రీసరస్వతిదేవిగా భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు అమ్మవారిని దర్శించుకుని విద్యాబుద్ధులు సిద్ధించాలని వేడుకున్నారు. అదేవిధంగా అనేకమంది మహిళలు అమ్మవారి ముందు సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి రోజు నిత్యాన్నదానం జరపడం విశేషం. కావున బుధవారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రుల య్యారు. కమిటీ సభ్యులు, భవాని మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.



## పోలీసుల కళ్ళుగప్పి సిటీలోకి వస్తున్న లారీలపై కొరడా ఝులిపిస్తున్న ట్రాఫిక్ ఎస్సై నరేష్



లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:
కొత్తగూడెం పట్టణంలోని దొంగదారుల్లో పోలీసుల కళ్ళుగప్పి వస్తున్న లారీలపై కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్ కొరడా ఝులిపిస్తున్నారు. లారీ డ్రైవర్లు మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పండగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, లారీ డ్రైవర్లకు ఇల్లెందు క్రాస్‌రోడ్, మెయిన్ హాస్పిటల్ ఏరియా, రామవరం, బైపాస్‌రోడ్ తదితర ప్రాంతాల్లో కౌన్సిలింగ్ నిర్వహించారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో ఫాస్టెస్ట్ జర్నీ ఆఫ్ భద్రాచలం టూ తిరుపతి




లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:
మహా పాదయాత్ర ద్వారా తక్కువ సమయంలో 19 రోజుల్లో భద్రాద్రి రాముడి సన్నిధి నుంచి ఏడుకొండల వెంకన్న స్వామి సన్నిధికి చేరుకున్న త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల భక్త బృందానికి ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు 2024లో చోటు దక్కడం గర్వకారణం. లక్ష్మీదేవిపల్లి మండల వాసులకు ఈ అరుదైన గౌరవం దక్కడం మహా పాదయాత్ర సంకల్ప కారకులు త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ మహాపాదయాత్ర ద్వారా తిరుమల తిరుపతి ఏడుకొండల వెంకన్న స్వామి దర్శన భాగ్యం మహా భాగ్యంగా భావిస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న : కొత్వాల



పాల్వంచ టౌన్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:
అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని, అన్నదానం మహాదానం అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు బుధవారం పాల్వంచలోని పలు మండపాల్లో అమ్మవారికి సరస్వతిదేవి అవతారంతో అలంకరించారు. ఈ సందర్భంగా మంటపాల వద్ద అన్న సంతర్పణ చేశారు. పాల్వంచ పట్టణ పరిధిలోని పాత పాల్వంచ మైసమ్మతల్లి దేవాలయం వద్ద, కేటీపీఎస్ రాధాకృష్ణ దేవాలయంలో, బొల్లోరిగూడెంలో జరిగిన అన్నదాన కార్యక్రమాలను కొత్వాల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, వై.వెంకటేశ్వర్లు, సందు ప్రభాకర్, మసనం శరత్, వంగా రమేష్, కోసూరి కిరణ్, మల్లేష్, పాశం నాసరయ్య, ముత్యాల కోటేశ్వరరావు, కిలారి సుజాత, హర్షవర్ధన్‌లు పాల్గొన్నారు.

## నాడు.... నేడు సీపీఐ అడ్డా రామవరం

**- సేవలందించే పార్టీలకే ప్రజాదరణ**

**- వన్నందాస్‌గడ్డలో సీపీఐలో చేరిన నాయకులు**



కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:
నాటి నుంచి నేటి వరకు రామవరం ప్రజలు సీపీఐని ఆదరిస్తున్నారని, వారి ఆశలు, ఆకాంక్షలు అనుగుణంగా సీపీఐ ప్రజా సేవకు అంకితమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. రామవరం ఏరియా 11వ వార్డు వన్నందాస్‌గడ్డకు చెందిన బానోత్ శ్రీను, అర్జున్, బానోత్ సక్రు, సురేష్,చ రమేష్, మహేష్, భిక్కులాల్ తదితరులు నేతృత్వంలో బుధవారం వన్నందాస్‌గడ్డలో బుధవారం జరిగిన సమావేశం సందర్భంగా సాబీర్‌పాషా సమక్షంలో 20 కుటుంబాలు సీపీఐలో చేరాయి. వీరికి ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ వారికి సేవలందించిన పార్టీలని ప్రజలు ఆదరిస్తారని, ఓట్ల కోసం, సీట్ల కోసం పాకులాడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ కాదన్నారు. పార్టీలో చేరుతున్న వ్యక్తులు, ప్రజా సంఘాల బాధ్యతలు తీసుకొని తమ ప్రాంతంలోని ప్రజలకు సేవలందించాలని, త్వరగా పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, వెంకటేశ్వర్లు, జనార్ధన్, గుత్తుల శ్రీను, గుగులోత్ శంకర్‌లు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి మొక్కలు నాటిన విశ్వమిత్ర చౌహాన్



చుంచుపల్లి, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:
ప్రతీరోజు మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న చిన్నారి మూడ్ విశ్వామిత్ర చౌహాన్ హైదరాబాద్‌లో ఐటీ, అసెంబ్లీ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీదర్‌బాబు నివాసంలో కలుసుకొని ఆయన ఇంటి ఆవరణలో మొక్కను నాటారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి దామోదర రాజనరసింహాను కలిసి మొక్కను అందజేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం తాను చేస్తున్న సేవలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లాడు. రేపటి నుంచి రోజుకో మొక్కను ఇంటింటికి వెళ్లి నాటుతానని, వారికి కూడా మొక్కలు నాటాలని విన్నవిస్తానని చిన్నారి మంత్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... చిన్న వయస్సులో చిన్నారి చౌహాన్ చేస్తున్న పర్యావరణ పరిరక్షణ కోసం, సమాజ సేవ చేస్తున్నందుకు అభినందించి భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయాలని చిన్నారిని దీవించారు.



## పేద మహిళలకు చీరెలు పంపిణీ

పాల్వంచ టౌన్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:
పాల్వంచలోని బాపూజీనగర్‌లో గాంధీ ఫౌండేషన్ యూత్ వ్యవస్థాపకుడు, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు జూపెల్లి దుర్గాప్రసాద్ బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా పేద మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ప్రతీ ఏడాది తెలంగాణ ప్రభుత్వం పేదలకు చీరెలు పంపిణీ చేసేవారని, కానీ ఈ ఏడాది ప్రభుత్వాలు చీరెలను అందజేయని కారణంగా తనకు తోచిన విధంగా నిరుపేద మహిళలకు చీరెలు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మంగ లక్ష్మీ, ఖాసీంబీ, ఖాదర్‌బీ, వెంకమ్మ, పోచమ్మ, వీరమ్మ, అమీదా, రహీమా, తన్విత, శివ, మీరావలి , మైవలి, సోను తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేయాలి: కామేష్



కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:
బహుజన ఉద్యమ సిద్ధాంత కర్త, రాజకీయ వ్యూహకర్త, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరాం 18వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పాల్గొని కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేశారు. భారతదేశ రాజకీయ వ్యవస్థలో పెను మార్పులు సాధించిన బహుజన యోధుడు, బహుజన రాజ్యాధికార స్వాప్నికుడు కాన్షీరాం అని, బహుజన మహనీయులైన జ్యోతిరావుపూలే, చత్రపతి సాహుజీ మహరాజ్, శ్రీ నారాయణ గురు, పెరియార్ రామస్వామి నాయకర్, బాబా సాహెబ్ అంబేద్కర్ల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంపాటి నరేష్, వీరు నాయక్, పీక మల్లికార్జున్‌రావు, నాగుల రవికుమార్, అజ్మీరా వెంకన్న, సత్య వరప్రసాద్‌లు పాల్గొన్నారు.

## పండుగలు ఐకమత్యానికి వేదికగా నిలవాలి

**- కులమతాలకు అతీతంగా దసరా ఉత్సవాలు జరుపుకుందాం**



కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:
ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతీ పండుగను ఐకమత్యానికి వేదికలుగా నిలవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. రామవరం ప్రాంతంలోని 10,11 వార్డుల పరిధిలోని నెహ్రుబస్తీ, లక్ష్మీటాకీస్ ఏరియా, వన్నందాస్‌గడ్డ ఏరియాల్లో ఉత్సవ కమిటీలు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రారంభించారు. ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ బావితరాలు వాటి ప్రాముఖ్యత చాటడం మంచి పరిణామం అన్నారు. యువత నేడు భక్తి మార్గంలో నడుస్తున్నారని, వినాయక చవితి, దేవీ నవరాత్రి ఉత్సవాలు యువత ముందుండి నడిపించడం వల్ల ప్రజల్లో ఐకమత్యం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, గుత్తుల శ్రీనివాస్, సూరిమేని జనార్ధన్, గుగులోత్ శంకర్, బానోత్ శ్రీనివాస్, భూక్యా మహేష్, ధరావత్ రమేష్, నాయకులు దిలీప్, దిలీప్ గుప్తా, కాండ్రేగుల మహేష్‌లు పాల్గొన్నారు.

## చేగువేరా ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

కొత్తగూడెం, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:
చేగువేరా ఉద్యమ స్ఫూర్తి నేటితరం నాయకులకు, కార్యకర్తలకు స్ఫూర్తి అని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. విప్లవకారుడు చేగువేరా 57వ వర్ధంతిని సీపీఐ జిల్లా కార్యాలయం లో బుధవారం నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. . సామ్రాజ్యవాదం ప్రపంచానికి శత్రువు అని, దోపిడీ లేని వ్యవస్థ రావాలని దానికి సాయుధ పోరాటమే మార్గమని విశ్వసించి స్వతంత్ర్య కాంక్ష నెరవేర్చుకున్న వ్యక్తి చేగువేరా అని కొనియాడారు.

## ఆర్టీసీ బస్సు ... ఆటో ఢీ
## - ఇద్దరు భవాని మాలదారులు మృతి



**జూలూరుపాడు, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**
ఆర్టీసీ బస్సు , ఆటో ఢీకొన్న ఘటనలో ఇద్దరు భవాని దీక్ష మాలధారులు మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం మండల పరిధిలోని కొమ్ముగూడెం వద్ద చోటు చేసుకుంది. పోలీసుల కతనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... తల్లాడ వైపు నుంచి కొత్తగూడెం వైపు వెళ్తున్న మణుగూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కొత్తగూడెం వైపు నుంచి జూలూరుపాడు వైపు వస్తున్న ఆటోను కొమ్ముగూడెం గ్రామం సమీపంలో ఎదురుగా వచ్చి ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఆటో నుజ్జునుజ్జు కాగా ఆటోలో ప్రయాణిస్తున్న పాల్వంచ మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన గుగులోత్ మనోహర్ (20), బానోత్ సంతోష్ (24)లు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న వెంటనే సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణా ప్రతాప్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మృతి చెందిన వారి దగ్గర గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు సంఘటనా స్థలానికి చేరుకున్న పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. పూర్తి విషయాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

## యువకుల మృతదేహాలను సందర్శించిన సాబీర్‌పాషా



**పాల్వంచ క్రైం, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**
మండలంలోని జగన్నాథపురం గ్రామం బసవతారకం కాలనీకి చెందిన ఇద్దరు యువకులు బానోత్ సంతోష్ (24), గుగులోత్ మనోహర్ (22)లూ ఆటోలో వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో అక్కడక్కడే మృతి చెందారు. మృతివార్త తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి మృతదేహాలను సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. యువకుల మృతి పట్ల సంతాపాన్ని ప్రకటించారు. సాబీర్‌పాషా వెంట ఉర్దూఘర్ చైర్మన్ నయీం ఖురేషి, సీపీఐ నాయకులు నేరెళ్ల రమేష్, మిర్యాల రాము ఉన్నారు.

## మహిళ మృతి కేసులో ఆరుగురు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

**ములకలపల్లి, అక్టోబర్ 09 ప్రభాతవార్త:**
ఆత్మహత్య చేసుకొని చికిత్స పొందుతూ వివాహిత మరణించిన కేసులో నిందితులుగా ఉన్న ఆరుగురిని స్థానిక పోలీస్‌లు బుధవారం రిమాండ్‌కు తరలించారు. మండలంలోని మూకమామిడికి చెందిన భూక్యా రేణుకను 2022లో టేకులపల్లి మండలం దంతల తండాకు చెందిన భూక్యా బాబూలాల్‌కు వివాహం చేశారు. అయితే వివాహం అయిన నాటి నుండి భర్త మరియు అత్త, మామలు, ఇతర కుటుంబ సభ్యులు కలిసి రేణుకను నా శారీరకంగా హింసించడం, కొట్టడం, గొడ్రాలు అంటూ మానసికంగా కృంగదీయడంతో పుట్టింటికి వచ్చిన రేణుక సెప్టెంబర్ 27న కలుపు మందు త్రాగి చికిత్స పొందుతూ అక్టోబర్ 2వ తేదీ రాత్రి మరణించడం జరిగింది. కాగా మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ రాజశేఖర్ దర్యాప్తు చేసి నిందితులుగా ఉన్న భర్త, అత్త, మామలు, ఇతర కుటుంబ సభ్యులు మొత్తం ఆరుగురిని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## అపస్మారక స్థితిలో దొరికిన జాతీయ పక్షి నెమలి

**- జాతీయ పక్షిని కాపాడి అడవిలో వదిలిన ఫారెస్టు అధికారులు**

**- అటవీ జంతువులను రక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది**

**- ఫారెస్టు రేంజ్ అధికారి ఎల్లయ్య**



**చంద్రుగొండ, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**
జాతీయ పక్షి నెమలి అపస్మారక స్థితిలో గ్రామస్తులకు దొరికిన ఘటన జిల్లాలోని చంద్రుగొండ మండలంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... చంద్రుగొండ ఫారెస్టు రేంజర్ ఎల్లయ్య తెలిపిన వివరాలిలా ఉన్నాయి... మండల పరిధిలోని గుర్రాయిగూడెం గ్రామంలో కొంత మంది రైతులు వ్యవసాయ పొలానికి పురుగుమందులు పిచికారి చేయగా పొలంలో ఉన్న పురుగులు చనిపోయాయి. ఆ పురుగులు తినేందుకు పక్కనే ఉన్న అటవీ ప్రాంతం నుంచి నెమలి వచ్చింది. పురుగులను తిన్న నెమలి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. మంగళవారం రాత్రి అదే గ్రామానికి చెందిన రైతులు చీదర ప్రసాద్, చీమ నరసింహారావులుతమ పొలానికి వెళ్లగా ఆ సమయంలో నెమలి అపస్మారక స్థితిలో ఉండటాన్ని గమనించి ఇంటికి తీసుకొచ్చారు. వెంటనే తమకు సమాచారం ఇవ్వడంతో బీట్ ఆఫీసర్ జాన్, ప్రదీప్‌ను అక్కడికి పంపించి నెమలిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. వైద్య పరీక్షలు నిర్వహించి సురక్షితంగా అడవిలో వదలడం జరిగిందన్నారు. అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉన్న వ్యవసాయ క్షేత్రాల్లోకి నిత్యం అడవి జంతువులు వస్తుంటాయని, వాటికి ప్రాణహాని కలిగించకుండా సురక్షితంగా మళ్లీ అడవిలోకి వెళ్లే విదంగా రైతులు ప్రయత్నాలు చేయాలన్నారు. అడవి జంతువులను అడవి సంపదను కాపాడుకోవాల్సిన బాద్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. జాతీయ పక్షిని కాపాడిన రైతులను ప్రత్యేకంగా అభినందించారు.

## 25 కిలోమీటర్ల నడక విభాగంలో తృతీయ స్థానంలో నిలిచిన ఎఫ్ఆర్‌వో

**- 400 మీటర్ల పరుగుపందెంలో ద్వితీయ స్థానం**

**- ఎఫ్ఆర్‌వోను అభినందించిన ఉన్నతాధికారులు**



**చంద్రుగొండ, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**
రాష్ట్రస్థాయిలో జరిగిన 25 కిలో మీటర్ల నడక విభాగంలో చంద్రుగొండ ఫారెస్టు రేంజ్ అదికారి సీహెచ్ ఎల్లయ్య తృతీయ స్థానంలో 400 మీటర్ల రన్నింగ్‌లో ద్వితీయ స్థానంలో నిలిచారు. చక్కటి ప్రతిభను కనపర్చిన రేంజర్‌కు తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ పీసీసీఎఫ్ రాకేష్ మోహన్ డోబ్రియార్ ప్రశంసా పత్రం అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.



రేంజర్ ఎల్లయ్య మాట్లాడుతూ... హైదరాబాద్‌లోని దూలపల్లి ఫారెస్టు అకాడమీలో 7,8 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొనడం జరిగిందన్నారు. మొదట 400 మీటర్ల రన్నింగ్‌లో ద్వితీయ స్థానం, 25 కిలోమీటర్ల నడక విభాగంలో తృతీయ స్థానం సాధించడం జరిగిందన్నారు. ఈ రెండు అవార్డులను ఫారెస్టు పీసీసీఎఫ్ డోబ్రియార్ చేతుల మీదుగా ఆదుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రేంజర్‌ను పలువురు ఉన్నతాధికారులు అభినందించారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## గ్రామసభలో సమస్యల గురించి విన్నవించిన గ్రామసభ్యులు



**రుద్రంపూర్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**
మండలంలోని దన్బాద్ పంచాయతీలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో గ్రామ సభ్యులంతా స్పెషల్ ఆఫీసర్‌తో సెక్రటరీ ఉపేందర్‌పై ఫిర్యాదు చేస్తూ తమ గోడును విన్నవించుకున్నారు. ఎన్నో సార్లు సమస్యలపై గ్రామసభ్యులు సెక్రటరీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, అదే విధంగా ఎన్నో సమస్యలు నిలయంగా ధన్బాద్ పంచాయతీ మారుతోందని, కనీస నీటి వసతులు లేకుండా పోయాయని, నెలకి రెండుసార్లు అయినా శానిటైజేషన్ చేయడం లేదని వీధి లైట్లు రాక అంధకారంలోనే గడుపుతున్నామని స్పెషల్ ఆఫీసర్‌తో విన్నవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నగేష్, కీర్తి కుమార్, భూక్యా శ్రీదేవి నాయక్, జేమ్స్ సునీల్, మోతి, మందా శ్రీరాములు, నాగ, సౌజన్య, తార, ఇస్లావత్ వాలి, నజ్జు రాజు, నరేష్‌లు పాల్గొన్నారు.

## రోగాల బారిన పడుతున్నాం డంప్ యార్డును తరలించండి

**- చెత్త తరలింపు వాహనాలను అడ్డుకొని ధర్నా**



**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**
రోగాల బారిన పడుతున్నాం నివాస ప్రాంతాలకు సమీపంలో ఏర్పాటు చేసిన చెత్త డంప్ యార్డును తలరించాలని ఓ బాధితుడు బుధవారం చెత్త తరలింపు వాహనాలను అడ్డుకొని ధర్నా చేశాడు. బాధితుడికి సంఘీభావంగా ఆ ప్రాంత ప్రజలు ధర్నాలో పాల్గొని గంటపాటు వాహనాలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బాధితుడు కోట రమేష్ మాట్లాడుతూ... పాత కొత్తగూడెంలో నివాస ప్రాంతాలకు అతి సమీపంలో చెత్త డంపు యార్డును మున్సిపల్ శాఖ ఏర్పాటు చేసిందని, నిత్యం వందలాది వాహనాలు పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి చెత్తను సేకరించి నివాస ప్రాంతాల మీదుగా ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకుండా రాకపోకలు జరుపుతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న తన తల్లి, తండ్రి అనారోగ్యం పాలు కావడంతో వైద్యులను సంప్రదిస్తే చేదుగాలి పీల్చడం వాళ్ల ఊపిరితిత్తుల చెడిపోతున్నాయని, మాస్కు ధరించాలని వైద్యులు సూచించారని, వెంటనే ఈ డంప్ యార్డును తొలగించాలని కోరారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళన కారులతో మాట్లాడారు. ప్రజలు ఆందోళనకు దిగడంతో ఈ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లి చేతులు దులుపుకోవడం కొసమెరుపు.

# బతుకమ్మ ఉత్సవాలలో ఎమ్మెల్యే కోరం కనకయ్య

## పూజలు నిర్వహించిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి



*కామేపల్లి, అక్టోబర్ 9 (ప్రభాతవార్త):* కామేపల్లి మండలం గోవింద్రాల పంచాయితీ పరిధిలోని గోవింద్రాల బంజర లో బుధవారం రాత్రి నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి, ఇల్లందు నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ నాయకురాలు బానోత్ సుజాత మంగీలాల్, మాజీ ఎంపీటీసీ సునీత లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ సంబురాలను పురస్కరించుకొని సాంప్రదాయబద్దంగా పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ పాటలకు ఆడి పాడారు. మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి



నృత్యం చేశారు. ఉత్సవాలను, విజయదశమి వేడుకలను ప్రజలు కలిసికట్టుగా ఆనందదాయకంగా జరుపుకొని వాటి గొప్పతనాన్ని చాటి చెప్పాలని కోరారు. పండుగ వాతావరణంలో కోలాహలంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు, భక్తులు, గిరిజనులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, లక్ష్మీనారాయణ, దేవెండ్ల రామకృష్ణ, రాయబారపు కవిరాజు, గోపి సత్యనారాయణ, బద్య, కుమార్, గుగులోత్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అదించాలి

*మరిపెడ, అక్టోబర్9, (ప్రభాతవార్త):* రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ దేశానికి వెన్నుముక లాంటి రైతులను మోసం చేయడం సరికాదన్నారు. రైతులకు ఎం.ఆర్.పి ధరలకే మందులను విక్రయించాలన్నారు. తప్పనిసరిగా రైతులకు బిల్లులు అందజేయాలని స్టాక్ రిజిస్టర్‌లో అమ్మకం, కొనుగోలు స్టాక్ ఉండేలా చూడాలన్నారు. కాలంచెల్లిన విత్తనాలు, క్రిమిసంహారక మందులు విక్రయిస్తే అట్టి వ్యాపారస్తులపై శాఖపరమైన చర్యలు తీసుకొని లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడి, ఏవో, డివిజన్ పరిధిలోని ఫర్టిలైజర్ అండ్ ఫస్టిసైడ్స్ దుకాణదారులు పాల్గొన్నారు.

## చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

*మహబూబాబాద్ నేర/మసెంటర్, అక్టోబర్9, (ప్రభాతవార్త):* శ్రీవాసవి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కామధేను గోశాల రజాల్‌పేట వారి ఆధ్వర్యంలో సరస్వతిదేవి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి స్వరూపాలుగా భావించే మహిళలు పారిశుద్ద కార్మికులకు తమ సేవలందిస్తున్న 50మంది మున్సిపల్ కార్మికులకు చీరలు, పసుపు కుంకుమ, పూలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు గర్రెపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గోపు రాము, సోమ శ్రీనివాస్, బోనగిరి లక్ష్మీనారాయణ, కామేశ్వర్‌రావు, వేణుగోపాల్, శ్రీనివాసులు, వెంకటయ్య, ప్రదీప్, వెంకటేశ్వర్లు, శ్రీను, రాము, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ బాలికా దినోత్సవం

*కురవి, అక్టోబర్9, (ప్రభాతవార్త):* అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడివో వీరబాబు మాట్లాడు తూ ప్రపంచ బాలికా దినోత్సవం సందర్భంగా యుక్త వయసు బాలికలకు పోటీలు నిర్వహించి అనంతరం బహుమతులు అందజేశారు. బాలికలకు సంబంధించి తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై వారికి వివరించారు.

# సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలి

## ఏకగ్రీవంగా టిఎన్‌జివో సంఘం మధిర యూనిట్ ఎన్నిక



*మధిర అక్టోబర్ 09, (ప్రభాతవార్త :* ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యతను గుర్తెరిగి నడుచుకోవాలని టిఎన్‌జివో జిల్లా కో –కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్ కోరారు. మధిర యూనిట్ నూతన కమిటీ ఎన్నిక కేంద్రసంఘం ఆదేశానుసారం జిల్లా అడహక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మధిర యూనిట్ ఎన్నికలకు సిహెచ్.మధు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.



ఈ ఎన్నికల్లో సింగిల్ సెట్ నామినేషన్లు రావడంతో కార్యవర్గం ఎన్నిక మొత్తం ఏకగ్రీవమైంది. అధ్యక్షునిగా గుర్రం శ్రీనివాసరావు, కార్యదర్శిగా గద్దల రజనీకాంత్, కోశాధికారిగా డి.వి.సాయికుమార్ తో పాటు మరో 12 మంది సభ్యులుఎన్నికయ్యారు. ఈ కమిటీ పదవీ కాలం మూడు సంవత్సరాలపాటు కొనసాగుతుందని తెలిపారు. నూతన కమిటీ సభ్యులను జిల్లా కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్ ఇతర నేతలు అభినందించి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ, కమిటీ బాధ్యులు ఉద్యోగుల సమస్యల పట్ల అవగాహన కలిగి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. జిల్లా స్థాయిలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జివోస్ సభ్యులు కొమరగిరి దుర్గాప్రసాద్, కె. లలితకుమారి, పెద్దినేని రాధాకృష్ణ, టి.ప్రవీణ్, సగ్గుర్తి ప్రకాశరావు, యర్రా రమేష్, బజ్జూరి వెంకటేశ్వరరావు, ఆశాజ్యోతి మధిర యూనిట్ నాయకులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



*మధిర అక్టోబర్ 09, (ప్రభాతవార్త :* బతుకమ్మ పండుగ వేడుకలను పురస్కరించుకొని మధిర పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. పార్టీ మహిళా ప్రజాప్రతినిధులు నాయ్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఈ ప్రాంత ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ పండుగని అన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో రాష్ట్రంలో బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించడంతోపాటు పండుగకు ఆడపడుచులకు చీరలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ మండల పట్టణ బాధ్యులు పలువురు కౌన్సిలర్లు హాజరయ్యారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపించాలి



*మధిరరూరల్, అక్టోబర్ 9, (ప్రభాతవార్త):* మండల పరిధిలోని దెందుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్ ఆధ్వర్యంలో గురువారం జరిగే ప్రపంచ మానసిక ఆరోగ్యదినోత్సవాన్ని పురస్కరించుకొని మధిర పల్లెదవాఖానా, ఎస్సీ కాలనీలోని ఐదో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ప్రజలకు మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వల్లమూడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ మానసిక ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలని, వత్తి, స్ట్రెస్ తగ్గించుకోవాలని, ఆవేశపూరితమైన విషయాలపై ఓర్పు కలిగి ఉండాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన టెలీ మానస్ 14416కార్యక్రమం ద్వారా ప్రత్యేక మానసిక వైద్యనిపుణులు ప్రజలు టోల్‌ఫ్రీ నెంబర్ 14416కాల్ చేస్తే ప్రత్యేక సలహాలు, వైద్యసూచనలు ఇస్తారని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖానా వైద్యురాలు జాహ్నవి, ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, ఏఎన్ఎం వంగూరి విజయకుమారి, అంగన్‌వాడీ టీచర్లు రాణి, వెంకటకుమారి, ఆశాకార్యకర్తలు సమీప, ప్రశాంతి, సుజాత పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక చండీహోమం



*ఎర్రుపాలెం, అక్టోబర్ 9, (ప్రభాతవార్త):* తెలంగాణ తిరుపతిగా ప్రసిద్దిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 5గంటల నుంచి నిత్య పూజా కార్యక్రమాలు, ఉదయం 8గంటలకు మూలానక్షత్రం సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం, సరస్వతీదేవి పూజలు నిర్వహించారు. గ్రామంలోని చిన్నారులకు తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించారు. అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 10గంటల నుంచి సామూహిక చండీహోమంలో పలువురు దంపతులు పాల్గొన్నారు. అనంతరం సుమారు 500మంది భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ పర్యవేక్షకులు కె.విజయకుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## చూడ ముచ్చటగా వెన్న ముద్దల బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**
నగరంలో 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా మందిర ప్రాంగణంలో 8వరోజు వెన్న ముద్దల బతుకమ్మ వేడుకలను చూడ ముచ్చటగా జరుపుకున్నారు. మహిళలు, చిన్నారులు భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంప్రదాయాలతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళకు నిర్వాహకులు పసుపు, కుంకుమలు అందజేశారు. అనంతరం ప్రసాద వితరణ, బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళలు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడి చిత్తడి

### - ఇదీ పోకలగూడెం రోడ్డు దుస్థితి

**చంద్రుగొండ, అక్టోబర్ 9 – ప్రభాతవార్త:**





మండలంలోని పోకలగూడెం గ్రామంలోకి వెళ్లే బీటీ రోడ్డు గుంతల మయంగా మారింది. చినుకు పడితే చాలు చిత్తడి చిత్తడిగా మారుతోంది. ఇటీవల కాలంలో కురుస్తున్న వర్షాలకు గుంటల్లో నీరు చేరి వాహనాల రాకపోకలకు జనంపై బురదనీళ్లు చిమ్ముతున్నాయి. ప్రజలకు ఇబ్బందిగా మారిన గుంటలను అధికారులు సత్వరమే మరమ్మతు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నవరాత్రుల సందర్భంగా అన్నదానం



**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 9 – ప్రభాతవార్త:**
దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక మార్వాడీ క్యాంపు యూత్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

# సమస్యలను పరిష్కరించేందుకు పోరాటం చేయాలి -సీపీయం




**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**
పట్టణంలోని ఎంతో చరిత్ర గల భగవన్‌దాస్ కాలనీలో నేటికి స్థానిక సమస్యలు తాండమాడుతున్నాయని, సమస్యలపై ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీపీయం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బీ.నర్సా రెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. బుధవారం భగవాన్‌దాస్ కాలనీ శాఖ మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొని పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సీపీయం పార్టీ నుంచి ప్రజాప్రతినిదులుగా పనిచేసిన సున్నం రాజయ్య, మీడియం బాబురావు, ఎంపీటీసీగా సేవలందించిన గజ్జల కృపావతి, జడ్పీటీసీ ప్రభావతి నిదులతో భగవాన్‌దాస్ కాలనీలో రోడ్లు, డ్రైన్‌లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించామని గుర్తుచేవారు. గత ఆరేళ్ల నుంచి భగవాన్‌దాస్‌కాలనీ అబివృద్ధికి దూరమవుతుందని, ప్రజాప్రతినిధులు వెంటనే భవన స్కానింగ్‌లో పర్యటించి సమస్య పరిష్కారం కొరకు కృషి చేయాలని కోరారు. పట్టణంలో 20వ వార్డు పరిధిలో ఉత్సాహ వాతావరణంలో కొనసాగుతున్న శాఖ మహాసభలు పార్టీ కార్యకర్తలలో నూతన జోష్‌ను నింపుతున్నాయని, రానున్న కాలంలో ప్రజా పోరాటాలకు ఈ మహాసభలు కార్యక్రమాలను రూపొందిస్తున్నాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు ఎర్రంశెట్టి వెంకటరామారావు, నాదెండ్ల లీలావతి, సీపీయం సీనియర్ నాయకులు గజ్జల రాజు, మాజీ ఎంపీటీసీ గజ్జల కృపావతి, పట్టణ కమిటీ సభ్యులు నకిరేకటి నాగరాజు, కోరాడ శ్రీనివాస్, స్థానిక సభ్యులు పాల్గొని అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# బిఆర్ఎస్ నుంచి నాలుగు కుటుంబాలు సిపిఐలో చేరిక

### ఎర్ర జెండా కప్పిసాదరంగా ఆహ్వానించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**
ఏదులాపురం బిఆర్ఎస్ పార్టీ నుంచి నాలుగు కుటుంబాలు బుధవారం సిపిఐ పార్టీలో చేరాయి. వీరికి సహాయ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ జెండా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పొన్నెకంటి ఉపేందర్, వంశీ, ఏర్పుల లాలయ్య, బుచ్చిరాములు మాట్లాడుతూ సిపిఐ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్న నమ్మకంతోనే పార్టీలో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెడకంటి చిన్నవెంకటరెడ్డి, జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కరరావు, ఐఏఎల్ జాతీయ సమితి సభ్యులు ఒరుగంటి శేషగిరి, మండల సమితి సభ్యులు వెన్నం భాస్కరరావు, మెడకంటి పెద్ద వెంకటరెడ్డి, వెంపటి సురేందర్, మామిడి శంకర్ రెడ్డి, వెంపటి రాము, మేళ్ల చెరువు, పెద్ద లాలయ్య, పొన్నెకంటి రామకృష్ణ, రామిశెట్టి మహేష్, మేళ్ల చెరువు వెంకన్న, ఏఐటియుసి నాయకులు టేకుమట్ల శ్రీను, మేళ్ల చెరువు గురవయ్య, ఏర్పుల బ్రహ్మం, ఏర్పుల బాలు, పొన్నెకంటి చక్రవర్తి, యువజన సంఘం నాయకులు మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, గణపరపు ఉపేందర్, దండి రమేష్, మామిడాల కిరణ్, ఎల్లయ్య పాల్గొన్నారు.



## నయనానందకరంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నయనానందకరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది మురళీకృష్ణమాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## రామయ్య సేవలో భూపాలపల్లి ఎమ్మెల్యే

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారిని బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి భవాని రామకృష్ణ, పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## బూర్గంపహాడ్‌లో వెలసిన మావోయిస్టుల ప్లెక్సీలు

### 20వ వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త :**



భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సందేళ్ళరాం పురంలో బుధవారం సాయంత్రం మావోయిస్టుల పేరిట ప్లెక్సీలు దర్శనమిచ్చాయి. 20వ వార్షికోత్సవ వారోత్సవాలను ధృడసంకల్పంతో జరుపుకోవాలంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) మణుగూరు - పాల్వంచ ఏరియా కమిటీ పేరిట ప్రచురితమై ఉంది. సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 20 వరకు వారోత్సవాలను జరుపుతున్నట్లు ప్లెక్సీలలో వెల్లడించారు. కాగా గత వారం క్రితం ఇదే ప్రాంతంలో మావోయిస్టులు కరపత్రాలు దర్శనమిచ్చి కలకలం సృష్టించాయి. అవి మరువక ముందే మళ్ళీ ప్లెక్సీలు వెలిసాయి. గతంలో ఎన్నడూ లేని ప్లెక్సీలు బూర్గంపహాడ్‌లో దర్శనమిస్తుండడంతో పలు రాజకీయ పార్టీ నాయకులను, పలువురు ప్రముఖలను పోలీసులు అప్రమత్తం చేసినట్లు సమాచారం.

## శ్రీ శివశక్తి భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**
నాయుడుపేట సుతారిబజార్‌లో శరన్నవరాత్రోత్సవములో భాగంగా బుధవారం శివశక్తి ఉత్సవ కమిటీ 15న వార్షికోత్సవం సందర్భంగా వెంకీ స్వామి చౌదరి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానంలో సుమారుగా రెండువేల మంది భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, స్వామి చౌదరి, మంగమ్మ, జయమ్మ, సతీష్, రజిని, నవీన్‌సాయి, దుర్గానిత్య, మీనా, నరసింహ, నాగమణి, మమత, ఉమా, రాధిక, గణేష్, హేమ పాల్గొన్నారు.



# అంకురలో అధునాతన వైద్య సౌకర్యాలు

**నూతన అంకుర హాస్పటల్ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి**

**ప్రపంచస్థాయి ప్రమాణాలతో ప్రజల ముందుకు**

**120 పడకలతో తల్లి పిల్లలకు 24గంటలు మెరుగైన వైద్యసేవలు**

**ఖమ్మం గుమ్మంలో వెలసిన అంకుర నూతన హాస్పిటల్**

**మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వున్నం కృష్ణ ప్రసాద్**





**ఖమ్మం, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**

అత్యుత్తమ, ఆధునాతన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అందించేందుకు నూతన హంగులతో రూపు దిద్దుకున్న అంకుర ఆసుపత్రి ప్రజల ముందుకు వచ్చిందని రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని గొరిల్లా పార్క్, సీక్వెల్ రిసార్ట్స్ సమీపంలో అధునాతన హంగులతో నూతనంగా నిర్మించిన అంకుర హాస్పటల్‌ను బుధవారం రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డిలు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీలు, పిల్లలకు సంబంధించిన అంశాల్లో అంకుర ఆసుపత్రి ప్రత్యేకమైన వైద్య చరిత్ర కలిగి ఉందని తెలిపారు. అంకురా హాస్పటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ దేశ వ్యాప్తంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటుగా మహారాష్ట్ర, ఒడిస్సా రాష్ట్రాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 14 కేంద్రాల్లో వైద్య సేవలు అందించడం గొప్ప శుభ పరిణామం అని పేర్కొన్నారు. నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో తీసుకురావడం పట్ల నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. వైద్య సేవలలో ఖమ్మంజిల్లాకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, హైదరాబాద్ తర్వాత అంతటి కీర్తిని ఖమ్మం పొందిందని, వైద్య రంగంలో ఖమ్మం హెల్త్‌హబ్‌గా తలపిస్తుందన్నారు. వైద్య రంగంలో అంకుర హాస్పిటల్ చేస్తున్న సేవలు మరువురానివ్వని, దశాబ్దాల కాలంగా హాస్పిటల్ యాజమాన్యం వ్యాపార దృక్పదంతో కాకుండా సామాజిక సేవను తలపించే విధంగా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం హర్షదాయకం అన్నారు. ఈ సందర్భంగా అంకుర హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వున్నం కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అన్ని బ్రాంచీల్లో మొత్తం 1800 పడకలు ఉన్నాయని, అందులో భాగంగా ఎన్నో సంవత్సరాలుగా ఖమ్మంలో విశిష్టసేవలు అందిస్తున్న అంకుర ఆసుపత్రి రోగులక మెరుగైన సౌకర్యాలు అందించాలన్న ఉద్దేశ్యంతో నూతన భవనంలో 120 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. సరికొత్త అత్యాధునిక సాంకేతికతతో అన్ని వయస్సుల మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణను అందించడానికి అంకుర బృందం నిరంతరం శ్రమిస్తుందన్నారు. డిజిటల్ పద్ధతిలో అంకుర సేవలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఖమ్మంలో 24 పడకల ఎన్ఐసియు, 18 పడకల పిఐసియు ఉన్నట్లు తెలిపారు. వాటి ద్వారా ఆకాల, నవజాత శిశువులకు అవసరమయ్యే అత్యంత క్లిష్టమైన సంరక్షణను అందించనున్నట్లు తెలిపారు. తమ ఆసుపత్రిలో నిపుణులైన శిశు వైద్యులు, ప్రసూతి వైద్యులు, గైనకాలజిస్టు, శిక్షన పొందిన నర్సింగ్ సిబ్బంది క్లిష్టమైన సంరక్షణ సేవలు అందించేందుకు 24గంటలు అందుబాటులో ఉంటారన్నారు. ఖమ్మంలో కేంద్రంలో 3ఎం ఫెర్టిలిటీ సౌకర్యం ఉందన్నారు. సంతానోత్పత్తి విషయంలో ప్రపంచ సగటులను అధిగమించి అధిక విజయాల రేటును అంకుర కలిగి ఉందన్నారు. ఖమ్మంలో ఈ సదుపాయం ఉండటం అనేది ఇన్ఫెర్టిలిటి నివారణలు కోరుకునే దంపతులకు ఒక వరంలా మారనుందన్నారు. ఖమ్మంలో ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా చైల్డ్-ఫ్రెండ్లీ, మహిళలు, గర్భిణి స్త్రీలకు ప్రశాంతమైన వాతావరణంలో వైద్య సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. గర్భిణి స్త్రీలు విలాసవంతమైన సౌకర్యవంతమైన సూట్లు, ఆధునాతన పిండం ఔషద సంరక్షణ, అధిక నాణ్యత గల ప్రినేటల్, పెరినాటల్ కేర్ సౌకర్యాలు అందించనున్నట్లు తెలిపారు. చైల్డ్ బర్తింగ్ క్లాసెస్, గర్భిణీ స్త్రీలకు యోగా, ఆహారం, బ్రెస్ట్ ఫీడింగ్ వంటి ప్రత్యేక సౌకర్యాలు తమ ఆసుపత్రిలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అంకుర ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ రాకేష్, చల్లగుళ్ల, మాజీ ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, ఖమ్మం మేయర్ పూనకొల్లు నీరజ, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వి.సుబ్బారావు, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, క్లస్టర్ మెడికల్ హెడ్ డాక్టర్ దుర్గా ప్రసాద్, మెడికల్ డైరెక్టర్ సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.



## వీర నారీమణుల బహుజన బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయం అస్తిత్వానికి ప్రతీక అయినటువంటి బతుకమ్మ ఉత్సవాలు వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో బికె బజారులో బహుజన బతుకమ్మ సంబురాలను బుధవారం రోజు కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహించారు. సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి, జిల్లా గౌరవ అద్యక్షురాలు షేక్ నజీమా తెలిపారు. ప్రతి సంవత్సరం దసరా ముంగిట నిర్వహించే ఈ బతుకమ్మ సంబరాలు ప్రత్యేకంగా తెలంగాణ మహిళలకే సొంతమని, మహిళల హక్కుల సాధనకు, సాధికారతకు తమ జీవితాన్ని అంకితం చేసిన వీరనారీమణులను స్మరిస్తూ బహుజన బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బతుకమ్మ ఉత్సవాల్లో బహుజన, బతుకమ్మ సంబరాలను మిన్నంటేలా చేశారు. ఈ కార్యక్రమంలోభద్రునాయక్, డాక్టర్ కృష్ణారావు పాల్గొన్నారు.

## పొటోగ్రఫీ ముద్దుబిడ్డ హుస్సేన్‌కు ఘన సన్మానం

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**

నగరంలో స్థానిక మంచికంటి భవన్‌లో వేములూరి నాగరాజు దేవర అధ్యక్షతన ఫోటోగ్రఫీ కళామతల్లి ముద్దుబిడ్డ రెండవసారి స్టేట్ అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా ఎస్.కె.హుస్సేన్‌కు బుధవారం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ రాబోయే మూడు సంవత్సరాల్లో రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల అభివృద్ధికి కృషి చేస్తామని కుటుంబ భరోసా లాంటి ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్రప్రధాన కార్యదర్శి లడెరవి, రాష్ట్ర కోశాధికారి భూమిడి మాధవరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గాదె లింగమూర్తి, రాష్ట్ర మాజీ వైస్‌ప్రెసిడెంట్ వేముల నరసింహారావు, రాష్ట్ర మాజీ సహాయ కార్యదర్శులు కన్నెగొండ్ల అశోక్, మారగాని



వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రెల నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి కె.శ్రీనివాసరావు, గౌరవ సలహాదారులు ఎస్.కె.ఉస్మాన్, జిల్లా వైస్‌ప్రెసిడెంట్ సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ కనకరావు, బాలాజీ నాయక్, ఉదయ్ భాస్కర్, గౌస్, జిల్లా మాజీ అధ్యక్షులు హరి, పిఎస్‌టిలు కమతం రఘు, తిరుప తిరావు, పట్టణ మాజీ అధ్యక్షులు బండారి శేషగిరిరావు, రూరల్ మండల అధ్యక్షులు బండారి శేషగిరిరావు, రూరల్ మండల అధ్యక్షులు మల్లెల వీరన్న, అన్ని మండలాల పిఎస్‌టిలు సీనియర్ ఫోటోగ్రాఫర్ మిత్రులు పాల్గొని సభను విజయవంతం చేశారు. అనంతరం అభినందన సభకు హుస్సేన్ ఇంటి దగ్గర నుండి భారీగా ర్యాలీగా తరలివచ్చి మేళతాళాలతో సభా వేదికలోకి తోడుకొని పోవడం జరిగింది. జిల్లా నాయకులు, పట్టణ, మండల నాయకులు ఎస్.కె.హుస్సేన్ ఘనంగా సన్మానించుకోవటం జరిగింది.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## మనవరాలు అక్షరాభ్యాసంలో మేయర్

**కార్పొరేషన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:**

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 46వ డివిజన్‌లో గల శ్రీ శృంగేరి జగద్గుర మహా సంస్థాన పాలిత శ్రీరామచంద్రుల గురవయ్య బ్రాహ్మణ సత్రం శ్రీ శృంగేరి శంకర మఠం నందు శ్రీ శారద శరన్నవరాత్రుల బుధవారం మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సరస్వతి దేవి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం రోజున ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మంగార్ల ద్వితీయ కుమారుడైన మౌని చౌదరి, అనుహ్య గార్ల ప్రథమ పుత్రిక పరిణ్యాసాయికి అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పునుకొల్లు నీరజ, పృధ్వి, దేవికరాణి, కన్నం వైష్ణవి, ప్రసన్నకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీసాయి కిరణ్ శర్మ, ధర్మధికారి అమనగంటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణం

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



నగరంలోని ఎఫ్‌సిఐ బైపాస్‌రోడ్‌లోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి శాంతి కళ్యాణంను బుధవారం ఒంగోలు శేషగిరి శర్మ, లక్ష్మి, కుమారి సాయి తేజస్వి, సాయి శ్రావణి పరిటాల సత్యనారాయణ, శారద రాజశేఖర్, రమ్య వాళ్లతో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, రామారావులు విచ్చేసి అత్యంత వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి కృపకటాక్షాలు ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో జీవించాలని ఈ సందర్భంగా వారు కోరుకున్నట్లు తెలిపారు.

## సరస్వతి దేవి ఆలంకరణలో అమ్మవారు

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**



ఖమ్మం శ్రీసాయి గణేష్ నగర్ కాలనీఓ శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు తృతీయ వార్షికోత్సవాలు, బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. 7వ రోజు మూలా నక్షత్రం, అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గుడ్డేటి రమేష్, రాధిక దంపతులు కాలనీలో విద్యార్థిని, విద్యార్థులకు సరస్వతి మాత పూజ కార్యక్రమం నిర్వహించారు. కాలనీ స్టీరింగ్ కమిటీ పెద్దల ఆశీస్సులతో అభివృద్ధి కమిటీ అద్యక్షులు కొనకల్ల సురేష్, కార్యదర్శి మెరుగు భాస్కర్, కోశాధికారి బోయిన శ్రీవరుణ్, హలవత్ పిక్లా, అభివృద్ధి కమిటీ సభ్యుల ఆద్వర్యంలో సరస్వతి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు, సహాయక కార్యదర్శులు ఇసి మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.




# అత్యంత ఉత్సాహంగా ఆడిపాడిన మహిళలు

- మణుగూరులో అతి పెద్ద బతుకమ్మ ఏర్పాటు చేసిన తహసీల్దార్ రాఘవరెడ్డి
- అద్భుతమైన బతుకమ్మ వద్ద ఆటాపాటలతో మహిళల సందడి

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 9:*







మణుగూరు మండల కేంద్రంలో తహసీల్దార్ వి. రాఘవరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పువ్వులను పూజించే పండుగ బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో తెలంగాణ సంస్కృతి ప్రతి బింబించేలా అద్భుతమైన సుమారు 18 అడుగుల ఎత్తైన అతి పెద్ద బతుకమ్మ ఏర్పాటు చేశారు. మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన మహిళలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టేలా కొత్తవస్త్రాలు ధరించి బతుకమ్మల వద్ద ఆడిపాడారు. అత్యంత ఉత్సాహంగా ఆనందోత్సాహాల నడుమ ఆటపాటలతో బతుకమ్మ వద్ద సందడి చేసిన మహిళలు ప్రత్యేకంగా అతి పెద్ద బతుకమ్మను ఏర్పాటు చేసిన మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆప్యాయత, అనురాగాల నడుమ బతుకమ్మలను గ్రామాల్లోని చెరువులు, కుంటలు, వాగుల్లో వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## సింగరేణి విందులను వ్యతిరేకిస్తున్నాం

**-మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి సెక్రటరీ వి. వెంకటరత్నం**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 9 :*



సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సింగరేణి విందులను వ్యతిరేకిస్తున్నామని మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) బ్రాంచి సెక్రటరీ వి. వెంకటరత్నం అన్నారు. ఆయన బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు,వారి కుటుంబ సభ్యులకు స్థానిక నాయకుల ద్వారా సింగరేణి యాజమాన్యం విందు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తుందన్నారు. కొత్త ఏర్పాటు చేసే విందులను పూర్తి సీఐటీయూ వ్యతిరేకిస్తుందన్నారు. సింగరేణి సొమ్ముతో విందులు, వినోదాలు ఏర్పాటు వద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక నాయకుల ద్వారా సింగరేణి సంస్థలో జోక్యం చేసుకోవాలని చూస్తుందన్నారు. ఇప్పటికే సింగరేణి సంస్థ ఇబ్బందుల్లో ఉందని సంస్థకు రావాల్సిన బకాయిలు వసూలు చేయాలని అన్నారు. అప్పుడు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులతో కలిసి విందులు ఏర్పాటు చేసుకుందామని, యావత్ సింగరేణి కార్మిక వర్గం సహపంక్తి భోజనాలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులకు ఆహ్వానం పలుకుతుందన్నారు. తప్పుడు నిర్ణయాలతో సంస్థను ఇబ్బందుల్లో పడేయవద్దని అన్నారు. ఈ సమావేశంలో టీవీఎంవీ ప్రసాద్,లక్ష్మణ్‌రావు, ఈశ్వర్‌రావు, బొల్లం రాజు, ప్రభాకర్‌రావు, బుచ్చిరెడ్డి, భిక్షపతి, సుమన్,శ్రీకాంత్, రాజ్‌కుమార్, రామకృష్ణ, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ప్రైవేట్ డ్రైవర్లకు న్యాయం చేయాలి

**- సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 9 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేసే ప్రైవేట్ వాహన డ్రైవర్లకు సింగరేణి సంస్థ ప్రత్యేకంగా అందజేసిన ప్రోత్సాహకం రూ. 5వేలు చెల్లఇంచని వాహన యజమానులపై వెంటనే చర్యలు తీసుకుని ప్రైవేట్ వాహన డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు బుధవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి. శ్యామ్‌సుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాహన డ్రైవర్లు పి.లక్ష్మీనారాయణ, శ్రీధర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 9 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో మైన్స్, డిపార్టుమెంట్లలో దసరా శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాయకులు శ్రీకకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రవికుమార్, పవన్‌సతీష్, రాజయ్య, శ్రీనివాసరావు, శ్రీను, కృష్ణ, నాయకులు పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పూలకోసం వెళ్ళి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

*అశ్వాపురం,అక్టోబర్09,ప్రభాతవార్త.*



పూలకోసం వెళ్ళి ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతిచెందిన ఘటన బుధవారం ఉదయం జగ్గారం పంచాయతీలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జగ్గారంకు చెందిన నున్న ఐలయ్య(38)మణుగూరు ఆర్టీసీ డిపోలో హమాలీగా పనిచేస్తు జీవనం కొనసాగిస్తున్నాడు.గురువారం సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలకు పూలకోసం గ్రామ సమీపంలోని ఊర చెరువుకు వెళ్ళి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ప్రాణాలు వదిలాడు.గ్రామస్తులు మృతదేహాన్ని గుర్తించి కుటుంబసభ్యులకు పోలీసులకు సమాచారం అందజేశారు.దీంతో పండుగవేళ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అన్నదానం

*అశ్వాపురం,అక్టోబర్09,ప్రభాతవార్త.*



మండలంలోని మొండికుంట రాజీవ్‌గాంధీ వీధిలో ప్రతిష్ఠించిన కనకదుర్గ అమ్మవారు బుధవారం సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారి సన్నిధిలో మాలదారులకు భక్తులకు అన్నదానం నిర్వహించారు.అమ్మవారి విగ్రహదాతకు,అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు ఉత్సవకమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఆదివారం గొప్ప ఊరేగింపుతో అమ్మవారి శోభాయాత్ర కొనసాగుతుందని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శోభాయాత్రను జయప్రదం చేయాలని ఉత్సవకమిటి సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,భక్తులు,మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## డీఎస్సీ ఫలితాల్లో మండలం నుంచి 5 గురు ఎంపిక

*కరకగూడెం,ప్రభాతవార్త:*



ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయ నియామక పరీక్ష (డీఎస్సీ) ఫలితాల్లో కరకగూడెం మండలం నుండి 5 గురు అభ్యర్థులు అర్హత సాధించారు.చొప్పాల గ్రామానికి చెందిన తోలెం మౌనిక ఎస్‌జిటి,తాటిగూడెం గ్రామానికి చెందిన రామటెంకి హనుమంతరావు ఎస్‌జిటి, అదేగ్రామానికి చెందిన జిమ్మిడి లీల ప్రవీణ ఎస్‌జిటి, శ్రీరంగాపురం గ్రామానికి చెందిన జిమ్మిడి లక్ష్మీనారాయణ ఎస్1 ఇంగ్లీష్, చిరుమళ్ల గ్రామానికి చెందిన సిద్ది వినోద్ కుమార్ ఎస్‌జిటి ఎంపికయ్యారు. ఈ సందర్భగా వారు తెలంగాణ ప్రభుత్వం పట్లహర్షం వ్యక్తం చేశారు.

## సరస్వతి దేవీ అవతారంలో కనకదుర్గమ్మ

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెం మండలంలోని రాళ్లవాగు పెద్దమ్మ తల్లి దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. దుర్గాదేవి వివిధ అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. బుధవారం అమ్మవారు చదువుల తల్లి సరస్వతి దేవి అవతారంలో దర్శనమిచ్చారు.భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుంటున్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకు టీ షర్ట్‌ల పంపిణీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

క్రీడాకారులలో ఉత్సాహం, క్రీడల్లో ప్రోత్సహించేందుకు క్రీడాకారులకు టీషర్ట్‌ల పంపిణీ చేశామని, టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పూదోట సూరిబాబు అన్నారు. దుమ్ముగూడెం యూత్ ఆధ్వర్యంలో ములకపాడు గ్రామంలోని క్రీడామైదానంలో డివిజన్ స్థాయి యూత్ టాలెంట్ లీగ్ క్రికెట్ పోటీలు గత కొన్ని రోజులుగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం క్రీడామైదానంలో హైద్రాబాద్‌కు చెందిన జై క్రాంతి ప్లాస్టిక్ అధినేత శేఖర్, ఆర్థిక సహాయంతో 24 మంది క్రీడాకారులకు టీ షర్ట్‌లను అందించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ ... క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొని పలువురి మన్ననలు పొందాలని క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. పతివాడ జగదీష్, లంక శివకుమార్, కొమ్ము రంజిత్‌కుమార్, కనుబుద్ది దేవా, బుధవారం జరిగిన రెండు టీంల కెప్టెన్లు, నిర్వాహకులు సుమన్, పాల్గొన్నారు.

# గౌడన్నల రక్షణ, సంక్షేమం కాంగ్రెస్ బాధ్యత..
# ప్రమాదాల నివారణకే కాటమయ్య రక్షక కవచం..

## కిట్ల పంపిణీలో ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందు, అక్టోబర్ 9, ప్రభాతవార్త:
గౌడన్నల రక్షణ, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీసుకుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నుందు బిసి సంక్షేమ శాఖ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా







ఆధ్వర్యంలో మండలంలోని 42 మంది కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం కిట్లను బుధవారం ఎమ్మెల్యే పంపిణి చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. గీత కార్మికులు చెట్లు ఎక్కుతున్న సమయంలో ప్రమాదవశాత్తు కిందపడి మరణించిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. కొంత మంది అంగవైకల్యం చెందిన సందర్భాలున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచన చేసి కాటమయ్య రక్షక కవచం పేరుతో కార్మికులకు కిట్లను అందిస్తుండటం హర్షనీయమన్నారు. రూ.12వేల విలువ కలిగిన ఈ కిట్లను 18సంవత్సరాలు నిండి చెట్లు ఎక్కుతున్న వారికి మాత్రమే పథకం వర్తిస్తుందని తెలిపారు. బిపి, షుగరు తదితర వ్యాధులున్న వారు చెట్లు ఎక్కే క్రమంలో ఆకస్మత్తుగా కింద పడిపోకుండా రక్షక కవచం కాపాడుతుందన్నారు. ప్రభుత్వం అందించిన కిట్లతోనే చెట్లు ఎక్కి సురక్షితంగా వృత్తిని కొనసాగించాలని, ప్రభుత్వం అందించిన కిట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిగిలిపోయిన గౌడన్నలందరికి అందే వరకు కిట్ల పంపిణి కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్లు గీత కార్మికుల అభివృద్ధి కోసం పాటుపడుతుందని స్పష్టం చేశారు. రానున్న కాలంలో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ జిల్లా అధికారి విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఎక్సైజ్ ఎస్ఐ, కల్లు గీత సంఘ నాయకులు బంధం నాగయ్య, శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, బోళ్ల సూర్యం, తాటి బిక్షం, ఆరెం కిరణ్ తదితరలున్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### మార్కెట్ యార్డులో బతకమ్మ ఆడిన ఎమ్మెల్యే



ఇల్లెందు, అక్టోబర్ 9, ప్రభాతవార్త:
పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. అంతకుముందు ఎమ్మెల్యేను మార్కెట్ అధికారులు, సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్-3 కార్యదర్శి నరేష్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, మార్కెట్ యార్డు సూపరింటెండెంట్ ఎన్.శ్రీనివాసరావు, సిబంది రంజిత్, లక్ష్మయ్య, పలువురు మహిళలు పాల్గొన్నారు.

### కొడుకుకు తలకొరివి పెట్టిన తల్లి



బయ్యారం,అక్టోబర్9,ప్రభాతవార్త:
మండలంలో మూడుపదుల వయసులో యువత తల్లిదండ్రులను పోషించల్సిన వారు మద్యానికి భానిసై అనేకమంది తనువు చాలిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని కాకతీయ నగర్‌లో చెన్నబోయిన మల్లయ్య(33) అనారోగ్యంతో బుధవారం మృతచెందాడు. కుమారునికి తల్లి తలకొరవి పెట్టడంతో అది చూసిన స్థానికులు కంటతడి పెట్టారు. కొడుకే తనకు తలకొరవి పెట్టాల్సింది పోయి నేను తలకొరివి పెట్టే దుస్తితి వచ్చిందని ఆ తల్లి బోరున విలపించడంతో అక్కడకు వచ్చిన వారు విలపించారు. గుడుంబాకు బానిసై నిత్యం మత్తులో ఉండడంతో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించినట్లు స్థానికులు తెలిపారు. దీంతో ఆ కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి.

### ఘనంగా దుర్గామాత పూజలు

కురవి,అక్టోబర్9,ప్రభాతవార్త:
మండలకేంద్రంలోని క్రీడా మైదానంలో యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఏడవ రోజు మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని అమ్మవారు సరస్వతిదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పండితులు సాంబయ్య ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి రుద్రదేవి హోమాలు శాస్త్రోయుక్తంగా నిర్వహించారు. గ్రామప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ హోమాలు నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు. అదేవిధంగా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మూడురోజుల పాటు క్రీడామైదానంలో క్రికెట్ పోటీలు ఉంటాయని భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని నిర్వహకులు తెలిపారు.

### విద్యుత్ సబ్‌స్టేషన్‌కై స్థల పరిశీలన

బయ్యారం,అక్టోబర్9,ప్రభాతవార్త:
మండలం లోని రామచంద్రా పురం విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం గతంలో అధికారులు స్థల పరిశీలన చేశారు. సబ్‌స్టేషన్ నిర్మాణం కొరకు అట్టి స్థలం అణువుగా లేదని విద్యుత్ అధికారి ఎస్.ఈ రెవెన్యూ అధికారులకు తెలిపారు. దీంతో బుధవారం రెవెన్యూ అధనపు కలెక్టర్ డేవిడ్ రామచంద్రాపురం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 60/1లో 33/11 కెవి సబ్‌స్టేషన్ కోసం స్థల పరిశీలన చేసినట్లు తహశీల్దారు విజయ తెలిపారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో
# ఘనంగా బతుకమ్మ సంబురాలు



కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:
జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. పోలీస్ సురక్షా బతుకమ్మ వేడుకల్లో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పాల్గొని వేడుకలను ప్రారంభించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్‌శాఖలో పనిచేసే మహిళా అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు ఈ బతుకమ్మ వేడుకకు ఆనందోత్సాహాలతో పాల్గొనార్నరు., పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే పండుగ బతుకమ్మను అత్యంత వైభవంగా జరుపుకోవాలన్నారు. జిల్లా ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్దలతో బతుకమ్మ జరుపుకుంటారన్నారు. ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని కొనియాడారు. ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, కష్టాలను తొలగించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. సబ్ డివిజన్ల వారిగా అందమైన బతుకమ్మలతో సంబురాలను చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించే పోలీసు అధికారులు, సిబ్బంది కుటుంబాలతో కలిసి నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబురాలకు హాజరుకావడం ఆనందంగా ఉందని అన్నారు., రంగురంగుల







పూలతో బతుకమ్మలను తయారు చేసి ఈ పూల పండుగను ఎంతో అందంగా ఏర్పాటు చేసిన పోలీసు అధికారులను అభినందించారు. అనంతరం బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ మహిళలు, పిల్లలు తమ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సాయిమనోహర్, ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు





*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:*
స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవార్ల పంచాయతన క్షేత్రంలో 49వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కాగా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు భక్తులకు 7వ రోజైన బుధవారం శ్రీ సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రమంలో అమ్మవారికి విశేష పూజలు, కుంకుమ పూజలు, అలంకరణలు, పారాయణాలు జరిపారు. సాయంత్రం ఆలయంలో జ్యోతిర్లింగార్చన కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. ఇదిలా ఉండగా మండల పరిధిలోని గుర్రాలచెరువు గ్రామ శివారులో స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శన మివ్వడం జరిగింది. అదే విధంగా రామాలయం, కోనేటిబజార్, మద్దిరావమ్మగుడి సెంటర్, నందమూరికాలనీ, ఫైర్ కాలనీ ప్రాంతాల్లో జరుగుతున్న ఉత్సవాలల్లో అమ్మవార్లను వివిధ రూపాలలో అలంకరించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. అదే విధంగా సాయంత్రం అన్ని మండపాల వద్ద సందడిగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. అనంతరం వాటిని సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు.

## పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివి





*తల్లాడ, అక్టోబర్ 09, ప్రభాతవార్త*
పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యాలు కాపాడుకుంటూ శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కోరారు. బుధవారం రాత్రి తల్లాడ గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న కార్మికులకు దసరా పండుగను పురస్కరించుకుని దుస్తులు, రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ పత్రాలను పంపిణీ చేసిన అనంతరం స్పెషలాఫీసర్ ఎం.చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రోడ్లపై ఉన్న చెత్తను సాధారణంగా మనమే ముట్టుకోమని, అలాంటి పారిశుద్ధ్య కార్మికులు ప్రతి రోజు చెత్తను తొలగించే కార్యక్రమంలో నిమఘ్నం అవుతారని, అనుకోకుండా ఏదేని ప్రమాదం సంభవిస్తే ఆ కుటుంబానికి ఇన్సూరెన్స్ పథకం వర్తిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే రహదారులు పరిశుభ్రంగా ఉంటాయని, పారిశుద్ధ్య కార్మికులకు ఎంత చేసినా తక్కువేనని గుర్తు చేశారు. ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి మాట్లాడుతూ తల్లాడ మండలంపై స్థానిక ఎమ్మెల్యే రాగమయి ప్రత్యేక దృష్టి సారించారని,అందులో భాగంగానే మండలంలో పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న తల్లాడ రింగ్ రోడ్డుకు మహర్దశ కల్పించడంలో ఎమ్మెల్యే పాత్ర అమోఘం అని కొనియాడారు. తల్లాడ ఈఓ ఎన్. కృష్ణారావు మాట్లాడుతూ తల్లాడ స్పెషలాఫీసర్ సహకారంతో పంచాయితీల్లో పంచాయితీ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తున్నానని, దీనికి స్థానిక ఎమ్మెల్యే కూడా పూర్తి సహకారం అందించడంతో రెండు దశాబ్దాల కల నెరవేరిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్మికులు ఎమ్మెల్యేను సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు, అధికారుల చేత కూడా కార్మికలకు దుస్తులు పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి. రవికుమార్, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజా చౌదరి, దగ్గుల నాగిరెడ్డి, మూకర ప్రసాద్, బొడ్డురామలక్ష్మణ్, ఎస్సై బి. కొండలరావు, నాయకులు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, రాయల రాము, కోసూరి వెంకటేశ్వర్లు, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, తుమ్మలపల్లి రమేష్, కంచసాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, అక్టోబర్ 09 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్వీకరించడం జరిగింది. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాకు చెందిన పలువురు వివిధ రకాల సమస్యలపై క్యాంప్ కార్యాలయానికి రాగా వారి సమస్యలను ఎమ్మెల్యే జారె తెలుసుకుంటూ దరఖాస్తులను స్వీకరించారు. కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

## గీత కార్మికులకు రక్ష కవచ్ కిట్‌లు పంపిణీ



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 09 ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా కాటమయ్య రక్ష కవచ్ కిట్‌లను ఏర్పాటు చేయగా బుధవారం అశ్వారావుపేటలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె చేతుల మీదుగా గీత కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అబ్కారి శాఖ, వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో గీత కార్మికులు తాటిచెట్టు ఎక్కేటప్పుడు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు గాను వీటిని ప్రత్యేకంగా తయారు చేసి అందజేస్తుందని వీటిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇందిర, ఎస్ఐ రాజేశ్వరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సు సద్వినియోగం చేసుకోవాలి



ఈనెల 12న స్థానిక పామాయిల్ కర్మాగారంలో జరిగే విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ప్రారంభోత్సవం మరియు పామాయిల్ పంట సాగుపై అవగాహన సదస్సులు జరుగుతాయని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. కర్మాగారంలో 2.5మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని, అనంతరం రైతులకు అవగాహన సదస్సు జరుగుతుందని జారె వివరించారు.

## చిన్నారులచే వైభవంగా సరస్వతీ పూజలు

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 09 ప్రభాతవార్త:*



దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆలయ ప్రాంగణంలో చిన్నారులచే సరస్వతీ పూజలు ఘనంగా జరిపారు. కాగా పూజల్లో పాల్గొన్న 150 మంది చిన్నారులకు వాసవిక్లబ్ తరపున పుస్తకాలు, పెన్నులు అందజేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షులు జల్లిపల్లి దేవరాజ్, వాసవిక్లబ్ సెక్రటరీ సత్యవరపు బాలగంగాధర్, కుమార్ రాజా, దేవస్థాన అధ్యక్షులు ముత్తా సుమాకర్, శీమకుర్తి సుబ్బారావు పాల్గొన్నారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## కల్లు గీత కార్మికులకు రక్షా కవచ్ కిట్ల పంపిణి

*దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,9,ప్రభాతవార్త ;*
దమ్మపేట కల్లు గీత సొసైటి సభ్యులకు అశ్వారావుపేటలో బుదవారం ప్రొహిబిషన్,అబ్కారి శాఖ అధ్వర్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాటమయ్య రక్షా కవచ్ కిట్లను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాటి చెట్టు నుండి సహజసిద్ధమైన కల్లు లబిస్తుందన్నారు.తాటి కల్లు సేవించే వారు అరోగ్యంగా ఉంటారన్నారు.తాటి కల్లు చెట్టు పైకి ఎక్కి దిగె సమయంలో గీతా కార్మికులకు ప్రమాదాలు నివారించే మంచి ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం కాటమయ్య రక్షా కవచ్ కిట్లను అందిస్తుందిని తెలిపారు.తాటి చెట్టు పైనుండి పడి ఎద్దైన ప్రమాదం సంభవిస్తే 30 లక్షల వరకు అసుపత్రి బిల్లు చెల్లిస్తామని తెలిపారు.కల్లు గీతా సొసైటిలకు స్థలం కేటయించాలని, గీతా కార్మికులకు కార్పొరెషన్ ఏర్పాటు చేయాలని,విద్యా,వైద్యం కొరకు ప్రభుత్వం ఆర్ధిక సహయం అందించాలని గీతా సొసైటి సభ్యులు ఎమ్మెల్యేను కొరారు.ఈ కార్యక్రమంలో దమ్మపేటకు చెందిన బంధం చెన్నారావు,పానుగంటి లక్ష్మణ్ గౌడ్,మట్టా సత్యనారాయణ,కట్టా ప్రసాద్,యార్లగడ్డ ఏసుబాబు,తదితరులు పాల్గొన్నారు.

## గాంధీబొమ్మ సెంటర్‌లో వైభవంగా దసరా ఉత్సవాలు

## నేడు భక్తులకు అన్నదానం

*దమ్మపేట, అక్టోబర్ 09 ప్రభాతవార్త:*



మండల కేంద్రం దమ్మపేటలో గాంధీబొమ్మసెంటర్ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో అమ్మవారిని సరస్వతీ దేవిగా అలకరంచగా భక్తులు అనే మంది అమ్మవారిని దర్శించుకున్నారు. కాగా మండపం వద్ద సామూహిక కుంకుమ పూజలు, లలిత సహస్రపారాయణాలు, నీరాజన మంత్రపుష్పములు తదితర పూజా



కార్యక్రమాలను ఘనంగా జరిపారు. చిన్నారులతో సరస్వతీ పూజలను నిర్వహించారు. సాయంత్రం మహిళలు, యువత, చిన్నారులు పలు రకాల పూలతో బతుకమ్మలను ఆకర్షణీయంగా తయారు చేసుకొని తీసుకువచ్చి వాటివద్ద ఆడిపాడారు. అనంతరం భక్తిప్రక్తులతో బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో దారా ప్రసాద్, సత్తిబాబు, కమిటీ సభ్యులు, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 09 ప్రభాతవార్త:*
నేడు అశ్వారావుపేట మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 33/11 కెవి సబ్ స్టేషన్‌కు వచ్చు 33కెవి వినాయకపురం ఫీడర్ నందు మరమ్మత్తుల కారణంగా వినాయకపురం, నారాయణపురం, గంగారం సబ్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం 12గంటల వరకూ విద్యుత్ అంతరాయం కలుగుతుందని కావున వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

## సరస్వతి పూజలు అక్షరాభ్యాసములు



*వైరా, అక్టోబర్09,ప్రభాతవార్త:*

వైరాలో శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం శ్రీషిరిడి సాయి మందిరం కోదండ రామాలయంలో బుధవారం శుద్ధ షష్టి సప్తమి శ్రీసరస్వతి దేవి మూలా నక్షత్రం అవతారం రోజున సరస్వతి దేవికి పూజలు నిర్వహించి



పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఏడు రోజున కనకదుర్గ అమ్మవారు శ్రీసరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రుల్లో మూల నక్షత్రానికి విశిష్ట ప్రాముఖ్యత ఉంది. మూలా నక్షత్రం అమ్మవారి జన్మ నక్షత్రం బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతి దేవిని పురాణాలు వర్ణించాయి. అమ్మవారిని ఆరాధించడం వలన బుద్ది బలం వికాసం విద్యాలాభం కలుగుతాయని అర్చకులు బ్రహ్మశ్రీ రంగుబట్ల ప్రసాద్‌శర్మ పిల్లలకు ఉద్బోదించారు. ఆమెను ఆరాధిస్తే బుద్దిబలం విద్యను, జ్ఞానం ఇస్తుందని తెలిపారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. శ్రీసరస్వతి దేవికి పీఠల మీద కూర్చొని గుంటి రవి పద్మ దంపతులు పూజలు నిర్వహించారు. అక్షరాభ్యాసాల్లో పిల్లలు ఆలయాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీల చైర్మన్‌లు పొడపాటి నాగేశ్వరరావు, కొప్పురావూరి వెంకటకృష్ణ, నిర్వాహకులు మిద్దె చిన్న సుబ్బారావు, లగడపాటి బోస్, నల్లమోతు వెంకటేశ్వరరావు, తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి, మాదినేని దుర్గాప్రసాద్, స్వామి, రంగా సత్యనారాయణ స్వామి, చిట్యాల పుల్లయ్య, మిట్టపల్లి శ్రీనివాసరావు, మాదినేని కిషోర్, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, రంగా వాసవి తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేదలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం

**- బహుజన సేవా సమితి పోస్టర్ల ఆవిష్కరణలో మంత్రి నాదేండ్ల**

*తల్లాడ, అక్టోబర్ 09, ప్రభాతవార్త*



సమాజంలో వెనుకబడిన వర్గాలకు చేయూతనందించి వారిని ఆదుకోవడం అభినందనీయం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. బుధవారం ఏపి సెక్రటేరియట్‌లో బహుజన సేవా సమితి నాలుగవ వార్షికోత్సవ పోస్టర్లను మంత్రి ఆవిష్కరించి, గత మూడు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. నిరంతరం అన్నదాన కార్యక్రమాలతో పాటు వృద్దులు, వికలాంగులు, వితంతువులకు దుస్తుల పంపిణీ, పేదలను ఆర్ధికంగా ఆదుకోవడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటేరియట్ ప్రముఖులు, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతిదేవి అలంకారంలో దుర్గామాత దర్శనం

*కారేపల్లి,అక్టోబర్ 9,, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని కారేపల్లి శివాలయం, పెద్దమ్మతల్లి దేవాలయం, రామలింగాపురంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద బుధవారం సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. ప్రముఖ పురోహితుడు నాగవెంకట సాయి శర్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేసి సరస్వతి పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటటీ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మార్వో ఎంపీడీవో



*కారేపల్లి,అక్టోబర్ 9, ప్రభాతవార్త :*

కోట మైసమ్మ అమ్మవారి జాతర విజయదశమి రోజు ప్రారంభమై 5రోజుల పాటు నిర్విరామంగా కొనసాగనున్న నేపథ్యంలో జాతర ఏర్పాట్లనడు మండల తహశీల్దార్ సంపత్‌కుమూర్, ఎంపీడీవో సురేందర్‌లు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పరస పట్టాభి రామారావు, ఎంపీడీవో, ఎమ్మార్వోలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జాతర ఏర్పాట్లపై ఆలయ ఈవో వేణుగోపాలచార్యులతో మాట్లాడి భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. జాతర నిర్వహణలో జరుగుతున్న పనులపై ఆరా తీసి సుముకతను వ్యక్త పరిచారు. అమ్మవారు సరస్వతిదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా సరస్వతిదేవి పూజలు నిర్వహించి విద్యార్థులకు గోమాత పూజలు ఆలయ పూజారి కైలాస శర్మ, ్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది,పురోహితులు, జూనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

### మండల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తా

*తల్లాడ, అక్టోబర్ 09, ప్రభాతవార్త*

అభివృద్దిలో వెనుకబడిపోయిన తల్లాడ మండల అభివృద్ధికి తన శక్తి



వంఛన లేకుండా కృషిచేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయా నంద్ హామీ ఇచ్చారు. తల్లాడ రింగ్ రోడ్డులో ఫౌంటెన్‌ను, హైమాస్ లైట ను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ తాను నిత్యం తల్లాడ నుండి హైద్రా బాద్ వెళ్ళాలన్నా, హైద్రాబాద్ నుండి సత్తుపల్లి రావాలన్నా తల్లాడ మీదుగా వెళ్తుంటానని, కొన్ని సందర్భాలలో రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని గుర్తు చేశారు. తల్లాడలోని కొన్ని ప్రభుత్వ భవనాలు అధ్వాన్నంగా ఉన్నాయని, వాటికి నిధులు మంజూరు చేయడం కోసం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడటం జరిగిందని గుర్తు చేశారు. తల్లాడ రింగ్ రోడ్డులో ఎప్పుడు చీకటి ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని హైమాస్ లైట్లు శిథిలా వస్థలో ఉన్న ఫౌంటెన్ నిర్మాణం చేపట్టాలని కోరిన మీదట ఎంపిడిఓ, పంచాయితీ సిబ్బంది నాలుగు రోజుల వ్యవధిలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని, భవిష్యత్తులో కూడా మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ కాంతులతో తల్లాడ విరజిల్లాలని, రింగ్ రోడ్డు అభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యం. చంద్రమౌళి, తహశీల్దార్ వి. రవికుమార్, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఎస్సై కొండలరావు, కార్యదర్శి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. పౌర సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### కోట మైసమ్మ జాతరకు భారీ బందోబస్తు



*కారేపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని ఉసిరికాయలపల్లిలో ఈ నెల 13వ తేదీ నుండి జరగనున్న కోట మైసమ్మ జాతరకు భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఖమ్మం అడిషనల్ సీపీ శాంతి భద్రతల విభ్యాగం జి ప్రసాదరావు తెలిపారు. జాతర ప్రాంగణాన్ని ఏసీపీ తిరుపతిరెడ్డితో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ ప్రసాదరావు మాట్లాడుతూ.... 5రోజుల పాటు జరిగే ఈ జాతరలో 120మందిది పోలీస్ సిబ్బంది విడతల వారీగా బందోబస్తు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జాతరకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు జరగకుండా 3ప్రదేశాలలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్కింగ్ ప్రాంతం నుండి ప్రజలు ఆలయం వరకు వచ్చి అమ్మవారి దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జాతరకు వచ్చే భక్తులు పోలీస్ శాఖ సూచనలు పాటించి సహకరించాలని కోరారు. వారి వెంట స్దానిక సీఐ బి తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్ రాజారాం, సిబ్బంది పాల్గొన్నారు.

### .శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ జీవిత భీమా చెక్కు అందజేత

*కారేపల్లి, అక్టోబర్ 9,, ప్రభాతవార్త :*

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత పోలంపల్లి గ్రామ వాసి



తేజావత్ రవికుమూర్ కుటుంబానికి శ్రీరామ ఫైనాన్స్ ఇన్సూరెన్స్ జీవిత భీమా రూ. 7లక్షల 9వేల 5వందలు చెక్కును కారేపల్లి బ్రాంచి మేనేజర్ బొజ్జ శ్రీను బుధవారం అందజేశారు. తేజవత్ రవికుమార్ పోలంపల్లి గ్రామం మండలం కారేపల్లి 2021 డిసెంబర్ నెలలో రూ. 25వేలు ప్రీమియం చెల్లించిన 3సంవత్సరాల తర్వాత బైక్ ఆక్సిడెంట్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందారు. కాగా నామిని తేజావత్ జ్యోతికి రూ. 5,25,000లు నాతో పాటు రూ. 2,200లు చొప్పున ప్రతినెల పెన్సన్ 7సంవత్సరముల వరకు మొత్తం రూ. 7,09,800లు చెక్‌ను అందజేశారు. అదే విధంగా మరో బాధిత కుటుంబమైన పోలంపల్లి గ్రామానికి చెందిన జర్పుల ఫిక్స్ రూ. 19వేలు ప్రీమియంతో 3సంవత్సరములు చెల్లించారు. ఆ తర్వాత బ్రెయిన్స్‌తో జూలై 2024లో చనిపోయారు. వారి కుటుంబానికి నావమిని అయిన వీరభద్రం (థోని) 33,29,351లు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ బొజ్జి, శ్రీను ఆరేపల్లి, కారేపల్లి రాజారాం, ఎస్ఐ ఎన్ రాజారాంలు మాట్లాడుతూ.... భీమా ప్రతి కుటుంబానికి భద్రత కల్పిస్తుంది. ఇప్పుడు ఉన్న పరిస్తితులలో ఇంటోన్ల నివసిస్తున్న ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ తీసుకోవడం చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సుధాకర్, ఆర్ఎం గంగయ్య, కారేపల్లి మేనేజర్ శ్రీను, డెవలప్‌మెంట్ ఆఫీసర్ ధారవత్ మంగీలాల్, ఫేల్స్ ఆఫీసర్ బూచ్చ, జడ్పీటీసీకి జగన్, పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ భద్రునాయక్, ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బన్సిలాల్, గ్రామ పెద్దలు బదియా, జగ్యా, తేళ్యా, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కారేపలిన్ల బ్రాంచి ఉద్యోగస్తులు డెవలప్‌వమెంట్ ఆఫీసర్, సేల్స్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## సత్తుపల్లిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## బతుకమ్మ వేడుకల్లో మంత్రి పొంగులేటి సతీమణి మాధురి



**సత్తుపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**
నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి పట్టణంలో పలు ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకలను మహిళలు అత్యంత ఘనంగా జరుపుకుంటున్నారు. శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా మహిళలు జరుపుకునే బతుకమ్మ వేడుకలు ఈ ఏ ఈడాది కూడా పట్టణంలోని పలు ప్రాంతాల్లో మహిళలు బతుకమ్మలను ఏర్పాటు చేసుకొని వివిధ రకాల ఆట, పాటలతో సంబరాలు జరుపుకుంటున్నారు. రంగురంగుల విద్యుత్ దీపాలను అలకరించి మధ్యలో వివిధ రకాల పూలతో

తయారు చేసుకొచ్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు ఒక చోట ఉంచి మహిళలు బతుకమ్మ పాటలతో ఆడి, పాడుతూ సంబరాలు జరుపుకుంటున్నారు. బుధవారం రాత్రి మున్సిపల్ కౌన్సిలర్ మందపాటి పద్మవతి జ్యోతి ఏరియా కృషి బైపాస్ రోడ్డు మరియు పట్టణంలోని గుడిపాడు రోడ్డులో, కొత్తూరు శ్రీ షిర్డి సాయిబాబా మందిరాల్లో మహిళలు ఏర్పాటు చేసిన బతుకమ్మల వేడుకలకు ముఖ్య అతిథి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, పింగలి శామ్యూల్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు హాజరై బతుకమ్మ పాటలతో ఆడి పాడి సందడి చేశారు.

## శ్రీ సరస్వతీ దేవి అలంకరణతో అమ్మవారు దర్శనం

**కల్లూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త**





దసరాను పురస్కరించుకుని మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామపంచాయితీ పరిధిలో గల శ్రీ కాశ్మీర మహాక్షేత్ర శివాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రుల సందర్భంగా బుధవారం అమ్మవారికి శ్రీ సరస్వతీ దేవి అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎజ్జు సూర్యచంద్రరావు దంపతులు, ఎల్లంకి వాసు దంపతులు పీఠల మీద కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ అర్చకులు సురేష్‌శర్మ, కమిటి సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్లయ్య బంజ గ్రామ ప్రజలు పుల్లయ్య బంజర్ కోలాట బృందం శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం (కల్లూరు అప్పయ్యస్వామి) దగ్గర 7వ రోజు అలిగిన బతుకమ్మ కోలాటంలో పాల్గొన్నారు.

## వినాయక ఫైర్ వర్క్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**కల్లూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త**



పట్టణ పరిధిలోని ఎన్‌ఎస్‌వి క్రాస్ రోడ్డు దగ్గర ఏర్పాటు చేసిన వినాయక ఫైర్ వర్క్స్ (బాణా సంచా సామాగ్రి)ను బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజా చౌదరి, నాయకులు ప్రభాకర్ చౌదరి, పసుమర్తి చందర్‌రావు, సత్యనారాయణరెడ్డి, ఏనుగు సత్యంబాబు, కాంగ్రెస్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

## హాజరైన డా. మట్టా, కార్మిక నేతలు



**సత్తుపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త:**
దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సత్తుపల్లి జలగం వెంగళరావు, కిష్టారం ఓపెన్ కాస్టు ప్రాజెక్టుల ఆవరణలలో శ్రీ దుర్గా భవానీ అమ్మవారికి ప్రతి రోజు ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రాజెక్టు అధికారులు ఎన్‌విఆర్ ప్రహ్లాద్, ఎంవి. నర్సింహారావు,మరియు



ప్రాజెక్టు మేనేజర్లు శ్రీనివాసరావు, బుడగం రామకృష్ణలు ఆధ్వర్యంలో ప్రతి రోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్, మరియు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కొత్తగూడెం ఏ ఏరియా ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షులు రజాక్, ఆ సంఘం ఏరియా జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, టిప్పర్ అండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రావి నాగేశ్వరావులు బుధవారం హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు సింగరేణి ఉద్యోగులను, కార్మికులను, వారి కుటుంబాలను అమ్మవారు ఆశీర్వదించాలని ప్రార్దనలు చేశారు. అనంతరం ప్రాజెక్టు ఆవరణలో ప్రాజెక్టు అధికారులు ఎంవి. నర్సింహారావు, ప్రహ్లాద్‌లు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించి వడ్డించారు. ఈ కార్యక్రమంలో సొసెటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరకుళ్ల అప్పారావు, ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్‌లు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పింగలి శామ్యూల్ లతో పాటు దొడ్డా శ్రీనివాసరావు, ఐఎన్‌టియసి నాయకులు చెన్నకేశ్వరావు,ఐఎన్‌టియుసి బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుదాకం బట్టి విక్రమార్క తీగల క్రాంతి కుమార్, కిష్టారం ఫిట్ సెక్రటరీ బాలాజీ, జేవీఆర్ ఓసీ ఫిట్ సెక్రటరీ రామారావు, జేవీఆర్ సిహెచ్‌పి ఫిట్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య, నాగేశ్వరావు ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బొగ్గుల కృష్ణారెడ్డి దశదిన కర్మలో పాల్గొన్న మంత్రి

**తల్లాడ, అక్టోబర్ 09, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన తల్లాడలో ఇటీవల మృతిచెందిన బొగ్గుల కృష్ణారెడ్డి దశదిన కర్మలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొగ్గుల కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మట్టా దయానంద్,మువ్వా విజయ్‌బాబు, దుండేటి వీరారెడ్డి,గోపిశెట్టి వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి



**కల్లూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త**
కల్లూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు చలువాది నగేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలలో బుధవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దుర్గా మాతను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, విగ్రహ దాత మోటమర్రి ప్రభాకర్‌రావు, అనుమోలు శ్రీనివాసరావు, చారుగుండ్ల అచ్యుతరావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్‌కుమార్, రాచమళ్ళ నాగేశ్వరరావు, దారా సురేష్, పసుమర్తి రాంబాబు, దోసపాటి కృష్ణార్జునరావు, గుర్రం పూర్ణచంద్రరావు, కాటేపల్లి రజని, మోటమర్రి వేణు, మోటమర్రి శ్రీనివాసరావు, చారుగుండ్ల సందీప్, గుర్రం పెద్ద శ్రీనివాసరావు, గుర్రం గోవర్ధన్, చుండూరు నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి, భాగం, పసుమర్తి



**కల్లూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త**
దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కల్లూరు ఎన్‌ఎస్‌పి క్రాస్ రోడ్డు వద్ద గల మారెమ్మ తల్లి దేవాలయం నందు బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజాదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యే వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండల్ కార్యాలయంలో బతుకమ్మ ఉత్సవాలు

**పెనుబల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త**



మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో ఐకెపి, ఐసిడిఎస్, గ్రామ పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో బతుకమ్మలను పూలతో పేర్చి, బతుకమ్మ పాటలతో ఆడి పాడి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అన్నపూర్ణ, తహశీల్దార్ ప్రతాప్, ఎంపిఓ ఉపేంద్రయ్య, ఐకెపి, ఐసిడిఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సూపర్‌బజార్‌లో బతుకమ్మ సంబురాలు



*కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం సూపర్‌బజార్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సూపర్‌బజార్ ఎండీ విలాస శ్రీనివాస్ పోతుదారు ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. స్థానిక మహిళలు బతుకమ్మలు ఆడిపాడి సందడి చేశారు. డివిజనల్ మేనేజర్ అశోక్, ఎల్లాబాయ్, చంద్రకళ, రమణ, రజియా, పావని, బీఎం శ్రీణివాస్, ఏపీ రెడ్డి, అన్వర్, బసవయ్య, మంగ్యా, విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## ప్రకాశం స్టేడియంలో బతుకమ్మ సంబురాలు



*కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:*

సింగరేణి కాలరీస్ కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో బుధవారం రాత్రి ఫ్యామిలీ డే, బతుకమ్మ వేడుకలు నిర్వహించారు., డైరెక్టర్ (ఈఅండ్‌ఎం, ఆపరేషన్స్) సత్యనారాయణరావు, జీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, హరిణి సత్యనారాయణరావు, సునీతా వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. తెలంగాణ ఆడపడుచులు అపురూపంగా జరుపుకునే గొప్ప వేడుక బతుకమ్మ అని, మన సంస్కృతికి ఇది దర్పణంగా నిలుస్తుందని, తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ఒక్కొక్క రోజుకు ఒక్కొక్క పేరుతో ముద్దుగా పిలుచుకుంటారని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా కూడా అన్ని ఏరియాల్లో తెలంగాణ నేపద్యం, సాంస్కృతిక వైవిధ్యంను ప్రతిబింబించేలా వేడుకలు



జరిగాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఏఐటీయూసీ నుంచి రమణమూర్తి, ఐఎన్‌టీయూసీ నుంచి త్యాగరాజన్, సీఎంవోఏఐ నుంచి విజయ భాస్కర్‌రెడ్డి, అధికారులు శ్రీనివాసరావు, రాజేంద్రప్రసాద్, ఏజీఎం రాజీవ్‌కుమార్, ముకుంద సత్యనారాయణ, ప్రకాశరావు, సునీలా, సుశీల్‌కుమార్, శివకుమార్, నాగేశ్వరరావు, కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

*మహబూబాబాద్,అక్టోబర్9,ప్రభాతవార్త:*

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని బుదవారం కలెక్టరేట్‌లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. అనంతరం ఉత్తమ బతుకమ్మ ప్రతిమలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి డిఆర్‌డివో శాఖ, రెండవ బహుమతి వైద్యఆరోగ్యశాఖ, మూడవ బహుమతి మెప్మా పిడి బి.విజయ, నాలుగో బహుమతి స్త్రీ సంక్షేమశాఖ, ఐదవ బహుమతి తెలంగాణ సంస్కృతిక సారథి, సమాచార శాఖ, రెవెన్యూ శాఖలకు బహుమతులను ప్రధానం చేశారు. అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సవ్‌టోప్పో, డేవిడ్, డిపిఆర్‌వో రాజేంద్రప్రసాద్, ఆయా శాఖల మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పీఆర్టీయు రాష్ట్ర కార్యదర్శిగా లకావత్ బాలాజీ

*కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:*



కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు లకావత్ బాలాజీ పీఆర్టీయు రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జరిగిన పీఆర్టీయు రాష్ట్ర 35వ, కౌన్సిల్ సమావేశంలో లకావత్ బాలాజీని రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడంజరిగింది. కామేపల్లి మండల పీఆర్టీయు శాఖ అధ్యక్ష కార్యదర్శులు పి.రాములు, టీ.వెంకన్న బాలాజీ ని బుధవారం అభినందించారు. బాలాజీ ఎన్నిక పట్ల మండల కార్యవర్గ సభ్యులు మురలీధర్‌రెడ్డి, శశికళాధర్, మున్నా, రవి, వెంకన్న, జైబా, మాలిక, హరిప్రసాద్, వెంకట్‌రెడ్డి, కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## సరస్వతీ దేవి అలంకరణలో పూజలు

*కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:*





కామేపల్లి మండలంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు సాంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం సరస్వతి దేవీ అలంకరణతో అమ్మవారు దర్శనమివ్వడంతో పూజలు నిర్వహించారు. అదే విధంగా రామకృష్ణాపురం అభయాంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవికిసరస్వతి అలంకారంతో పూజలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు పూజలో పాల్గొని తమకు విద్యాబుద్దులు ప్రసాదించాలని వేడుకున్నారు. ప్రత్యేకపూజ కార్యక్రమాల్ని అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరిగింది. దుర్గాదేవికి మూల నక్షత్రంలో సరస్వతి దేవీ పూజ చేయటం వలన జరిగే ఫలితాలను అవధాని రాజశేఖర్ శర్మ, నర్సింహాశర్మ, నిర్వాహకులు మనోజ్, వాసు, భాస్కర్, వంశీ సాయి, దేవిలాల్, కృష్ణ, భిక్షం, క్రుష్వంత్, శ్రీరామ్ హర్షవర్ధన్, కృష్ణ, హరికృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు. కామేపల్లిలోని బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయంలో కూడా పూజలు నిర్వహించారు. అవధూతేంద్ర భక్త మండలి హనుమాన్‌చాలీసా భజన కార్యక్రమాలు నిర్వహించారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాలలో మహా అన్నదానం



*కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం మహా అన్నదానం నిర్వహించారు. బానోత్ రా మానాయక్, నీల దంపతులు అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ (టీఎస్‌టీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయక్ పాల్గొన్నారు. గత 15సంవత్సరాల నుంచి బర్లగూడెం గ్రామంలో దేవీ నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్న భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు బానోత్ దేవేందర్, బానోతు రవీందర్, బానోతు లెనిన్, బానోత్ సాయి, బానోత్ ఉదయ్, బానోత్ ఈరు, ఆంగోత్ సుధాకర్, వంశి, సందీప్, సునీల్, రాందాస్, సుమన్, ప్రేమ్‌కుమార్, ధర్మ, నిఖిల్, అభిషేక్, చింటూ, గ్రామ పెద్దలు బానోత్ శంకర్‌నాయక్, బానోత్ బాబు, బానోత్ చిన్న, బానోత్ రాంజీ, లచ్చు పాల్గొన్నారు.

## ప్రజలకు నమ్మకం కలిగించేలా సేవలందించాలి

*మరిపెడ,అక్టోబర్9,ప్రభాతవార్త:*

ప్రజలకు నమ్మకం కలిగించేలా పోలీసులు ప్రవర్తించి బాధితులకు సత్వర న్యాయం చేయాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. బుధవారం ˇ పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పలు రికార్డులను క్షున్నంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు -కూసుమంచి ఏడిఏ బి.సరిత వెల్లడి



*నేలకొండపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:*

విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే అట్టి వ్యాపారుల పై కఠిన చర్యలు చేపడతామని కూసుమంచి ఏడిఏ బి.సరిత వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏడిఏ బి.సరిత మాట్లాడుతూ విత్తనాలను అధీృత కంపెనీలకు చెందినవి మాత్రమే విక్రయించాలని ఆమె చెప్పారు. ఎటువంటి సమస్యలు లేని విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని ఆమె చెప్పారు. పురుగు మందులు, కలుపు మందులు విక్రయించేటప్పుడు రైతులకు తగిన సూచనలు చేయాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, ఏఇవోలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్‌లు పాల్గొన్నారు.

## ఎస్‌కే.హుస్సేన్‌కు ఘనంగా సన్మానం



*నేలకొండపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:*

టిజివిడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షుడుగా రెండవ పర్యాయం కూడా ఎన్నికైన ఎస్‌కే.హుస్సేన్‌ను బుధవారం ఖమ్మం నగరం నందు నేలకొండపల్లి మండల ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే, ఎస్‌కే.హుస్సేన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస ంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, నేలకొండపల్లి మండల కమిటి అధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు, కార్యదర్శి కొమ్మూరి నరేష్, మండల మాజీ అధ్యక్షుడు సిద్దాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి మంటపంలో సామూహిక అక్షరాభ్యాసం

*చుంచుపల్లి, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:*



మండలంలోని బాబూక్యాంప్‌లో ఉన్న కనకదుర్గ అమ్మవారి మంటపంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సరస్వతి పూజ జరిగింది. పరిసర ప్రాంతాల్లోని చిన్నారులకు ఈ సందర్భంగా అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రాసదాలు స్వీకరించారు.,



## సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
ఐటిడిఏ పరిధిలోని ఆదివాసీ గిరిజన గ్రామాలలో గిరిజన కుటుంబాలకు ముఖ్యంగా గిరిజన మహిళలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అదికారి బీ.రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సద్దుల బతుకమ్మ నాడు చివరి రోజు తీరొక్క పువ్వు లతో బతుకమ్మలను చేసి ఊరంతా ఒక చోటికి చేరి గౌరమ్మను పూజించుకునే గొప్ప పండుగ అని, సద్దుల బతుకమ్మను తయారు చేసి అందరూ ఒక చోట గుమిగూడి ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ పెద్ద ఎత్తున ఊరేగింపుతో బతుకమ్మలను నిమజ్జనం చేసి సంతోషంగా గడుపుతారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పరిధిలో వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులందరికి సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

## అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

**వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**రఘునాథపాలెంమండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి**

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యయసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మంత్రి రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి అభివృద్ది పనులకు శంకుస్థాపనలు చేశారు. రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ.14లక్షలతో మంగ్యా తండాలో చేపట్టిన అంతర్గత సిసిరోడ్డు, డ్రైయిన్ల నిర్మాణ పనులకు రూ.14లక్షలతో కెవి.బంజరలో చేపట్టిన 2 అలతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు రూ.29లక్షలతో మూలగూడెంలో చేపట్టిన 4అంతర్గత సిసి రోడ్డు, డ్రైయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రఘునాథపాలెం మండలం వ్యాప్తంగా ఇల్లులేని, గుడిసెలు, రేకులషెడ్డులలో ఉంటున్న పేదల జాబితాను తీసుకోవాలని, ముందస్తుగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకోవడం జరుగుతుందని దశలవారీగా ఇండ్లు లేని వారందరికి ఇండ్లు అందేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రఘునాథపాలెం మండలంలో 72అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు ఉండాలని, పెండింగ్ లేకుండా అంగన్వాడి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, కొత్త భవనాలు లేని కేంద్రాలకు ప్రతిపాదన సమర్పించాలని, పాఠశాలల అభివృద్ధికి అవసరమైన పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. 2లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామని మంత్రి అన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ పథకం అందుతుందని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రామాలలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, నీళ్లు రోడ్డుపై నిలవకుండా డ్రైయిన్లు కూడా నిర్మిస్తున్నామని, వర్షపు నీరు నేరుగా డ్రైయిన్లకు వచ్చే విధంగా రోడ్ల నిర్మాణం పక్కాగా జరగాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## నర్సరీల్లో వాతావరణానికి, ఆయుర్వేదంగా అనుకూలమైన మొక్కలు పెంచాలి

**- జిల్లాలో 1.50 లక్షల ఎకరాల్లో మునగసాగు చేసేలా చర్యలు తీసుకోవాలి**

**- రైతులకు అంతర్‌పంటలు, ప్రయత్నాయ పంటలపై అవగాహన కల్పించాలి**

**- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జితేష్ విపాటిల్**

**కొత్తగూడెం, అక్టోబర్ 9 – ప్రభాతవార్త:**
జిల్లాలోని నర్సరీలు, మొరింగా ప్లాంటేషన్, అజోల్ల పెంపకం, కెనాల్ బండ్ ప్లాంటేషన్, మహిళా శక్తి యూనిట్లు, చేపల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, పీఎం విశ్వకర్మ పథకం అమలుపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, ఏపీఎంలు, ఈసీలతో ఐడీవోసీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు., నర్సరీల్లో ఏదో ఒక మొక్కలు కాకుండా వాతావరణం, ఆయుర్వేదంగా అనుకూలమైన మొక్కలు దొరంతో, డెకోమో, యూజీనియా, పండానాజ్, సుబాబులు, వేప, రావి, గానుగ మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని కెనాల్స్ రెండు వైపులా జామాయిల్, బాంబు, సుబాబుల్, యూకలిప్టక్స్ మొక్కలు నాటాలన్నారు. జిల్లాలోని అనిన పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, ఖాళీ ప్రదేశాల్లో మునగ, ఉసిరి, పనస, మారేడు, మేడి, అల్లనేరేడు మొక్కలు నాటాలని సూచించారు. జిల్లాలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు తమ పరిధిలోని గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీల్లో మొక్కలు నాటాలన్నారు. జిల్లాలో 1.63 లక్షల ఎకరాల్లో వరి, 85 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 2 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగు అవుతుందని అన్నారు. అంతర్ పంటలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని, రైతులు ప్రత్యామ్నాయంగా డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఆయిల్‌ఫామ్, అంతర్ పంటలుగా మోరింగా సాగు, మునగ సాగు, చేపల పెంపకం, బోర్ ఉన్న పంట పొలాల్లో పందిరి సాగు ద్వారా కూరగాయల పెంపకం చేపట్టడం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని అన్నారు. జిల్లాలో 1.50 లక్షల ఎకరాల్లో మునగ సాగు లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు., జిల్లాలో చేపల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, అజోల్ల పెంపకం, నాటు కోళ్ల పెంపకం, బాతుల పెంపకం ద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చని, దానికి తగిన అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు విశ్వకర్మ పథకంకు 11,500 ధరఖాస్తులు మాత్రమే వచ్చాయని, ప్రతీ పంచాయతీలో 18 కులవృత్తులు చేసే వారందరూ ఈ పతకానికి అర్హులని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, అదనపు డీఆర్‌డీవో రవి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా ఇండస్ట్రీయల్ మేనేజర్ పృధ్వీ, శ్రీనిధి ఆర్‌ఎం శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**11న ఖమ్మం,పాలేరు, మధిర నియోజకవర్గాల్లో**

**సమీకృత గురుకులాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో గురుకుల సముదాయ స్థలాలను**

**పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, అక్టోబర్ 9, ప్రభాతవార్త:**
ఈనెల 11న ఖమ్మంజిల్లాలో జరిగే ఉప ముఖ్యమంత్రి మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఖమ్మం, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాల సముదాయలు నిర్మించే స్థలాలను పరిశీలించారు. పాలేరు నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు వద్ద ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి రఘునాథపాలెం మండలం జింకలతండా వద్ద నూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ స్థలాలను కలెక్టర్ పరిశీలించి, మంత్రుల పర్యటనకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా తొలి విడతలో జిల్లాలోని ఖమ్మం, పాలేరు, మధిర అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్మాణాలకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పాలేరు నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మంరూరల్ మండలం పొన్నెకల్లు వద్ద ఖమ్మంనియోజకవర్గం రఘునాథపాలెం మండలం జింకలతండ వద్ద మధిర నియోజకవర్గంకు సంబంధించి బోనకల్ మండలం లక్ష్మీపురంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాలు నిర్మిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 11న ఖమ్మంజిల్లాలో మంజూరైన సమీకృత గురుకులాలకు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు హాజరై శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 11న ఉదయం 9గంటలకు పాలేరు నియోజకవర్గం, 11 గంటలకు మధిర నియోజకవర్గం, మధ్యాహ్నం 2గంటలకు ఖమ్మం నియోజకవర్గంలో శంకుస్థాపన చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, సభాస్థలం, సౌండ్ సిస్టం, ప్రజలకు సరిఫడా కుర్చీలు టెంట్, సభా వేదిక, ఫైలాన్ ఫోటో, వీడియోలతో అవగాహన ప్రదర్శన కోసం ఎల్ఈడి ప్యానెల్ ఏర్పాటు, త్రాగునీరు సౌకర్యం విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వసతుల కల్పన వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ట, ఎస్ఇఆర్అండ్‌బి హేమలత, జిల్లా విద్యాదికారి సోమశేఖరశర్మ, అధికారులు తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 9 – ప్రభాతవార్త:**



కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొని బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. స్థానిక మహిళలు ఆడిపాడి సందడి చేశారు. మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, కౌన్సిలర్లు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.